



19 వ వసంతంలోకి ...

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

రంగారెడ్డి వికారాబాద్ మేడ్చల్

గురువారం 29 జనవరి 2026 పేజీలు 14


# తొలిరోజు 94 నామినేషన్లు

## అత్యధికంగా రంగారెడ్డి జిల్లాలో 40 నామినేషన్లు

### ఉమ్మడి జిల్లాలో అధికార పార్టీ నుంచే అత్యధికం




షాద్‌నగర్‌లో నామినేషన్ స్వీకరిస్తున్న ఎన్నికల అధికారి




**రంగారెడ్డి, మేజర్‌న్యూస్/వికారాబాద్ జిల్లా ప్రతినిధి (జనవరి28) :**

ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో నామినేషన్ల ప్రక్రియ ప్రారంభమైంది. ఉమ్మడి జిల్లాలోని 13 మున్సిపాలిటీలు 294 వార్డుల్లో ఫిబ్రవరి 11న ఎన్నికలు జరగనున్నాయి. ఇందుకు సంబంధించి నామినేషన్లను స్వీకరిస్తున్నారు. మొదటి రోజు బుధవారం ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 94 నామినేషన్లు దాఖలయ్యాయి. అత్యధికంగా 51 నామినేషన్లు కాంగ్రెస్ పార్టీ తరపున వేశారు. బీజేపీ నుంచి 10, సీపీఎం తరపున ఒక్కరు నామినేషన్ వేశారు. ప్రతిపక్ష పార్టీ బీఆర్ఎస్ నుంచి 28 నామినేషన్లు, ఇండిపెండెంట్‌గా 4 అభ్యర్థులు తమ నామినేషన్లను దాఖలు చేశారు. ఉదయం 10.30 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు అభ్యర్థుల నుంచి ఎన్నికల అధికారులు నామినేషన్లను

మిగతా 3లో

ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో మొదటి రోజు దాఖలైన నామినేషన్ల వివరాలు

| జిల్లా | వార్డులు | బీజేపీ | సీపీఐ(ఎం) | కాంగ్రెస్ | బీఆర్ఎస్ | ఇతరులు | మొత్తం |
|---|---|---|---|---|---|---|---|
| రంగారెడ్డి | 126 | 03 | 01 | 22 | 12 | 02 | 40 |
| వికారాబాద్ | 100 | 03 | 0 | 14 | 08 | 0 | 25 |
| మేడ్చల్ | 68 | 04 | 0 | 15 | 08 | 02 | 29 |
| మొత్తం | 294 | 10 | 01 | 51 | 28 | 04 | 94 |

# స్వేచ్ఛాయుత, నిష్పక్షపాత ఎన్నికలే లక్ష్యం

- మేడ్చల్ జిల్లాలో మున్సిపల్ ఎన్నికలకు పటిష్ట ఏర్పాట్లు
- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మను చౌదరి
- ఆలియాబాదు, మూడుచింతలపల్లి, ఎల్లంపేట మున్సిపాలిటీలకు ఎన్నికల పరిశీలకుల నియామకం



**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (జనవరి 28):** మున్సిపాలిటీలు, మున్సిపల్ కార్పొరేషన్‌ల సాధారణ ఎన్నికలు?2026లో భాగంగా మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలోని ఆలియాబాదు, మూడుచింతలపల్లి, ఎల్లంపేట మున్సిపాలిటీలకు ఎన్నికలు నిర్వహించనున్న నేపథ్యంలో ఎన్నికల ఏర్పాట్లను అధికారులు వేగవంతం చేశారు. ఈ ఎన్నికల కోసం సాధారణ పరిశీలకులుగా కొర్ర లక్ష్మి (ఐఏఎస్), వ్యయ పరిశీలకులుగా సునయన చౌహాన్లను నియమించినట్లు బుధవారం అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్,ఎన్నికల అధికారి మిక్కిలినేని మను చౌదరితో కలిసి సాధారణ ఎన్నికల పరిశీలకులు కొర్ర లక్ష్మి ఆలియాబాదు మున్సిపాలిటీ పరిధిలోని పోలింగ్ కేంద్రాలను

మిగతా 3లో

# 'సూర్య' కథనానికి స్పందన

## ఆల్అండ్ బీ రోడ్డుపై అడ్డగోలు వ్యవహారం కథనం..

### కాంట్రాక్టర్‌పై ఆర్‌అండ్‌బీ అధికారి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు..



**షాద్‌నగర్,మేజర్‌న్యూస్( జనవరి 28):** షాద్‌నగర్ నియోజకవర్గ పరిధిలోని కేశంపేట మండలం అల్వాల నుండి నందిగామ మండల పరిధిలోని పోకర్ణ గ్రానైట్ కంపనీకి విద్యుత్ సరఫరా కోసం ప్రయివేటు కాంట్రాక్టర్ ఆర్‌అండ్‌బీ రోడ్డులో విద్యుత్ స్తంబాలు, టవర్లను నిబంధనలకు వ్యతిరేకంగా ఏర్పాటు చేసిన వ్యవహారాన్ని సూర్య దిన పత్రిక వెలుగులోకి తీసుకొచ్చిన సంగంతి తెలిసిందే.... అయితే సూర్య దిన పత్రిక కథనానికి అధికార యంత్రాంగం స్పందించింది. సదరు పరిశ్రమకు విద్యుత్ సరఫరా కోసం క్యారేజ్ వే సమీపంలోని బీటీరోడ్డు టెర్మ్‌లపై ఏర్పాటు చేయడం ద్వారా కాంట్రాక్టర్ అక్రమ చర్యకు పాల్పడ్డారని ఆర్ అండ్ బీ డిప్యూటీ ఎగ్జిక్యూటీవ్ ఇంజనీయర్ జి.రవీంద్రకుమార్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. అక్రమ పద్దతిలో అనుమతులు లేకుండా

మిగతా 3లో

# కన్న తల్లిదండ్రులను హతమార్చిన కూతురు

- ప్రేమ వివాహానికి అడ్డు వస్తున్నారని మత్తు ఇంజక్షన్ ఇచ్చి హత్య
- బంట్వారం మండలం యాచారం గ్రామంలో ఘటన
- వివరాలు వెల్లడించిన డిఎస్పీ శ్రీనివాస్ రెడ్డి

8లో



# ఎన్నికల విధులు ఎంతో కీలకం


ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీలో నామినేషన్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న జనరల్ అబ్జర్వర్

- జనరల్ అబ్జర్వర్ మయాక్ మిట్టల్
- అభ్యర్థుల నామినేషన్లు క్షుణ్ణంగా పరిశీలించాలి
- ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ నామినేషన్ కేంద్రం పరిశీలన
- జిల్లా కలెక్టరేట్‌లో కంట్రోల్‌రూం ప్రారంభం..

రంగారెడ్డి, మేజర్‌న్యూస్, (జనవరి28) : ఎన్నికల విధులు ఎంతో కీలకమైనవని జనరల్ అబ్జర్వర్ మయాక్ మిట్టల్ అన్నారు. బుధవారం జిల్లా కలెక్టరేట్‌లో కలెక్టర్ నారాయణరెడ్డి, అదనపు కలెక్టర్ శ్రీనివాస్‌తో కలిసి నోడల్ అధికారులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికలు పకడ్బందిగా నిర్వహించాలన్నారు. విధులు కేటాయించిన నోడల్ అధికారులు విధుల నిర్వహణలో నిష్పక్షపాతంగా వ్యవహరించాలని ఆదేశించారు.

పకడ్బందీ పర్యవేక్షణ చేయాలి : కలెక్టర్ నారాయణరెడ్డి

జిల్లా కలెక్టర్ సి. నారాయణరెడ్డి మాట్లాడుతూ జిల్లాలో ఎన్నికల ప్రవర్తనా నియామళి అమలులో ఉన్నందున నోడల్ అధికారులు నిరంతర పర్యవేక్షణ చేస్తూ క్షేత్ర స్థాయి నుంచి పకడ్బందీ పర్యవేక్షణ చేయాలని తెలిపారు. ఎన్నికల విధుల్లో భాగంగా ప్రతి ఒక్కరు వారికి కేటాయించిన విధులను ఎలాంటి తప్పిదాలకు అస్కారం లేకుండా నిర్వర్తించాలని సూచించారు. ఈ సమావేశంలో జడ్పీ సీఈవో కృష్ణారెడ్డి, డీపీవో సురేష్ మోహన్, మెప్మా పీడి వెంకట నారాయణ, సీపీవో సౌమ్య, బీసీ వెల్ఫేర్ అధికారి కేషురామ్, సోషల్ వెల్ఫేర్ అధికారి రామారావు, మైనార్టి వెల్ఫేర్ అధికారి నవీన్‌కుమార్‌రెడ్డి, హౌజింగ్ పీడి చాంప్లానాయక్, పరిశ్రమలశాఖ అధికారి శ్రీలక్ష్మి, మత్స్యశాఖ అధికారి పూర్ణిమ, సివిల్ సప్లయ్ అధికారి హరీష్, ఆడిట్ అధికారి వెంకట్రెడ్డి, సంబంధితశాఖ అధికారులు , పోలీసు అధికారులు పాల్గొన్నారు.

అభ్యర్థుల నామినేషన్లు క్షుణ్ణంగా పరిశీలించాలి..

నామినేషన్ల స్వీకరణలో ఎలాంటి పొరపాట్లకు తావ్వికుండా అభ్యర్థి సమర్పించిన నామినేషన్ పత్రాలను క్షుణ్ణంగా పరిశీలించి తీసుకోవాలని జనరల్ అబ్జర్వర్ మయాక్ మిట్టల్ రిటర్నింగ్ అధికారులకు సూచించారు. బుధవారం ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీలో నామినేషన్ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి, జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్‌తో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎలాంటి పొరపాట్లు జరగకుండా నామినేషన్ల ప్రక్రియను నిర్వహించాలని, నామినేషన్ దరఖాస్తు ఫారాలు తీసుకున్న వారి వివరాలను రిజిస్టర్‌లో నమోదు చేయాలని తెలిపారు. జిల్లా కేంద్రానికి సకాలంలో రిపోర్టులు పంపించాలన్నారు. ప్రతి నామినేషన్ సెంటర్ వద్ద హెల్ప్‌డెస్క్ ఏర్పాటు చేయాలని తెలిపారు. విదుల్లో ఉన్న ప్రభుత్వ సిబ్బంది నామినేషన్ పత్రాలు దాఖలు చేసే అభ్యర్థులకు అవసరమైన సహకారం అందించాలన్నారు.

స్వంత నిర్ణయాలు తీసుకోవద్దు : జిల్లా కలెక్టర్ నారాయణరెడి

జిల్లా కలెక్టర్ సి. నారాయణరెడ్డి మాట్లాడుతూ నామినేషన్‌లు స్వీకరించే సమయంలో అభ్యర్థులు సమర్పించే ధ్రువ పత్రాలకు సంబంధించి ఏమి జతచేయాలి అనే విషయాలను వివరించాలన్నారు. ఏమైనా సందేహాలు ఉంటే స్వంత నిర్ణయాలు తీసుకోకుండా పై అధికారులను సంప్రదించి సందేహాలను నివృత్తి చేసుకోవాలని తెలిపారు. ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను అనుసరించాలని చెప్పారు. ప్రశాంత వాతావరణంలో ఎన్నికల ప్రక్రియను


మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ సి. నారాయణరెడ్డి


కలెక్టరేట్‌లో మిడియా సెల్‌ను ప్రారంభిస్తున్న జిల్లా కలెక్టర్ సి. నారాయణరెడ్డి

నిర్వహించేందుకు అన్ని రకాల చర్యలు చేపట్టాలని తెలిపారు. ఈ సందర్భంగా వారి వెంట ఇబ్రహీంపట్నం ఆర్డీవో అనంతరెడ్డి, ఉన్నారు.

కలెక్టరేట్‌లో కంట్రోల్‌రూం ప్రారంభం..

జిల్లా కలెక్టరేట్‌లో బుధవారం మీడియా సెల్, ఫిర్యాదుల సెల్, ఎంసీవోసీ సెల్‌ను జిల్లా ఎన్నికల అధికారి సి. నారాయణరెడ్డి ప్రారంభించారు. కంట్రోల్ రూం నెంబర్ 9849906949ను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘనపై ఫిర్యాదుల కోసం ఈ నెంబర్‌ను సంప్రదించాలని, 24 గంటలు సిబ్బంది అందుబాటులో ఉంటారని, రిజిష్టర్ ఏర్పాటు చేసి వచ్చిన ఫిర్యాదులను రికార్డు చేస్తూ నమోదు చేయడం జరుగుతుందని చెప్పారు. జిల్లా ప్రజలు మున్సిపల్ ఎన్నికలు 2026కు సంబంధించి ఫిర్యాదుల కోసం టోల్ ఫ్రీ నెంబర్ సంప్రదించాలని తెలిపారు.

మొదటి ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి..

ఎన్నికల సంఘం నిబంధనలను అనుసరిస్తూ బుధవారం జిల్లా కలెక్టరేట్‌లో మొదటి ర్యాండమైజేషన్ ప్రక్రియను పూర్తి చేశారు. జిల్లాలోని ఆరు మున్సిపాలిటీల పరిధిలోని పోలింగ్ కేంద్రాల్లో ఎన్నికల విధులు నిర్వర్తించే ప్రిసైండింగ్ అధికారులు, సహాయ ప్రిసైడింగ్ అధికారులు, ఇతర పోలింగ్ అధికారులును ర్యాండమైజేషన్ ద్వారా కేటాయించారు. పోలింగ్ సిబబదికి ఎంపిక చేసిన వివిధ కేంద్రాల్లో మాస్టర్ ట్రైనర్స్‌చే పోలింగ్ నిర్వహనపై శిక్షణ తరగతులను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. దీనిని దృష్టిలో ఉంచుకుని పోలింగ్ విధుల కోసం నియమించబడిన సిబ్బందికి వెంటనే ఉత్తర్వులు అందజేయాలని అధికారులను ఆదేశించారు.

## మృతురాలి కుటుంబానికి కొల్కులపల్లి సర్పంచ్ ఆర్థిక సహాయం



మాడ్గుల, మేజర్‌న్యూస్ (జనవరి 28): మాడ్గుల మండలం కొల్కులపల్లి గ్రామపంచాయతి పరిధిలోని రాజీవ్‌నగర్‌తాండకు చెందిన మేరావత్ జగిరి గతకొంత కాలంగా అనారోగ్యంతో బాదపడుతూ మంగళవారం రాత్రి మృతిచెందింది. ఈ మేరకు విషయం తెలుసుకున్న కొల్కులపల్లి గ్రామ సర్పంచ్, మహిళా కాంగ్రెస్ రాష్ట్ర నాయకురాలు భట్టు అనురాధకిషన్‌రెడ్డి బుధవారం ఉపసర్పంచ్, వార్డుసభ్యులు, కాంగ్రెస్ నాయకులతో కలిసి జగిరి మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మృతురాలి కుటుంబీకులను ఓదార్చి 3వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. జగిరి కుటుంబీకులను పరామర్శించినవారిలో ఉపసర్పంచ్ రెడ్డమోని అలివేలు రాజు, వార్డుసభ్యులు మేరావత్ సంతోస్ , మాజీవార్డుసభ్యులు బైయాదయ్య, కాంగ్రెస్, యువజన కాంగ్రెస్ నాయకులు జెనిగెల దుర్గాప్రసాద్‌యాదవ్, కానుగుల వెంకటయ్య, మేరావత్ రమేష్‌నాయక్, కళ్యాణ్‌నాయక్ తదితరులు ఉన్నారు.



## నామినేషన్ల పర్వం ప్రారంభం...

### మొదటి రోజు 5వార్డులో 6నామినేషన్లు...

షాద్‌నగర్,మేజర్‌న్యూస్( జనవరి 28):షాద్‌నగర్ మున్సిపాలిటీలో ఎన్నికల నామినేషన్ల పర్వం బుధవారం ప్రారంభమైంది. మొదటి రోజు మున్సిపాలిటీల్లోని పలు వార్డుల్లో కౌన్సిలర్ల అభ్యర్థులు తమ నామినేషన్లను ధాఖలు చేశారు. ఈ సంధర్భంగా 5, 7, 8, 16, 28వార్డులో 6గురు అభ్యర్థులు తమ నామినేషన్లు ధాఖలు చేసినట్లు జిల్లా అసిస్టెంట్ ఎలక్షన్ అథారిటీ ఆఫీసర్ సునీతరెడ్డి తెలిపారు. ఈనెల 30వరకు అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేసుకునే అవకాశం ఉందని, మున్సిపల్ కార్యాలయంలో నామినేషన్ పత్రాలు తీసుకోవాలని సూచించారు. అయితే ఏపార్టీ అభ్యర్థులు, పేర్లు మీడియాకు వెల్లడించడంలో ఎన్నికల అదికారులు గోప్యత పాటిస్తున్నారు. ఇందుకు గల కారణాలు ఏమిటో కానీ నామినేషన్ న్లు ధాఖలు చేసిన వారి వివరాలు మాత్రం అధికారులు తెలపడంలో జాగ్రత్తలు తీసుకుంటున్నారు.

## బీటీ రోడ్డు ప్రారంభించిన ఎమ్మెల్యే కశిరెడ్డి నారాయణరెడ్డి



తలకొండపల్లి, మేజర్‌న్యూస్ (జనవరి 28) : మండల పరిదిలోని లింగరాపల్లి గ్రామం నుండి అప్పన్న చెరువు వరకు1.8 కిలోమీటర్లు ఎస్‌డిఎఫ్ నిధులు2003-2004 సంవత్సరం క్రింద ఒక కోటి రూపాయలు మంజూరు కాగా అదనంగా కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి నిధుల నుండి 50 లక్షల రూపాయలు మంజూరు చేయడం జరిగింది. ఎస్‌డిఎఫ్,ఎమ్మెల్యే నిధుల ద్వార చేపట్టిన బిటీ రోడ్డు నిర్మాణ పనులు బుదవారం ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి స్థానిక నాయకలతో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పడకల్ సర్పంచి సునితా ప్రభాకర్ రెడ్డి, లింగరావుపల్లి సర్పంచ్ కాసు శ్రీనివాస్ రెడ్డి, ఉప సర్పంచ్ బూత్కూరు వెంకట రెడ్డి, మాజీ సర్పంచులు సింగల్ విండో చైర్మన్ మాజీ గట్ల కేశవ రెడ్డి, మార్కెట్ డైరెక్టర్ పి శ్యాంసుందర్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాద నరసింహ, మండల అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి, మాజీ సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్, దేవుని పడకల్ మాజీ సర్పంచ్ శ్రీశైలం, మాజీ సర్పంచ్ ఎల్లమ్మ తిరుపతయ్య లింగరావుపల్లి, లింగరాపల్లి నూతన పాలకవర్గం, మండల మహిళా నాయకురాలు రమాదేవి, గ్రామ సీనియర్ నాయకులు వెంకట్ రెడ్డి, దగ్గుల కృష్ణారెడ్డి, పి జగన్మోహన్ రెడ్డి, ఎలమందరెడ్డి, చిట్టీల యాదయ్య, ప్రమోద్ కుమార్, శివలింగం, బొచ్చుపల్లి శేఖర్, బండగల జంగయ్య, వి జంగయ్య, బొచ్చుపల్లి రాములు, ఎల్ జగ్గారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## మాజీ వార్డుసభ్యుడి కుటుంబానికి బిజెపి నాయకుల ఆర్థిక సహాయం



కడ్తాల్, మేజర్‌న్యూస్ (జనవరి 28): కడ్తాల్ మండలం మక్తమాధారం గ్రామానికి చెందిన మాజీ వార్డుసభ్యులు నింగ్యారి కృష్ణయ్య గతకొంత కాలంగా అనారోగ్యంతో బాదపడుతూ మృతిచెందాడు. ఈ మేరకు జాతీయ బీసి కమీషన్ మాజీ సభ్యులు తల్లోజు ఆచారి పిలుపు మేరకు బిజెపి దళితమోర్చా జిల్లా ఉపాధ్యక్షులు, మక్తమాధారం వార్డుసభ్యులు నింగ్యారి యాదగిరి ఆధ్వర్యంలో బుధవారం బిజెపి నాయకులు మృతిచెందిన మాజీ వార్డుసభ్యుడు కృష్ణయ్య మృతిపట్ల సంతాపం వ్యక్తం చేస్తూ ఆయన కుటుంబానికి 5వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా బిజెపి దళితమోర్చా జిల్లా ఉపాధ్యక్షులు నింగ్యారి యాదగిరి మాట్లాడుతూ మాజీ వార్డుసభ్యులు నింగ్యారి కృష్ణయ్య మృతి విచారకరమని, ఆయన మృతి వార్త తెలుసుకున్న జాతీయ బీసి కమీషన్ మాజీ సభ్యులు తల్లోజు ఆచారి మాజీ వార్డుసభ్యుడి కుటుంబానికి అండగా నిలువాలని పిలుపునిచ్చినట్లు తెలిపారు. ఆర్థిక సహాయం అందజేసినవారిలో నింగ్యారి యాదగిరితో పాటు స్థానిక బిజెపి, బిజెపి మోర్చాల నాయకులు తదితరులు ఉన్నారు.

# తొలి రోజు... 94 నామినేషన్లు

**మొదటిపేజీ తరువాయి...**

స్వీకరించారు.

**రంగారెడ్డి జిల్లాలో..**

రంగారెడ్డి జిల్లాలో ఆరు మున్సిపాలిటీలు, 126 వార్డులు ఉండగా తొలి రోజు 40 నామినేషన్లు దాఖలయ్యాయి. అందులో బీజేపీ నుంచి ముగ్గురు, సీపీఎం నుంచి ఒక్కరు, కాంగ్రెస్ పార్టీ నుంచి 22 మంది ఉన్నారు. ఇండిపెండెంట్‌గా ఇద్దరు అభ్యర్థులు నామినేషన్ వేశారు.

**వికారాబాద్ జిల్లాలో..**

వికారాబాద్ జిల్లాలో 4 మున్సిపాలిటీలు, 100 వార్డులు ఉన్నాయి. మొదటి రోజు మొత్తం 25 నామినేషన్లు దాఖలయ్యాయి. అందులో బీజేపీ నుంచి ముగ్గురు, కాంగ్రెస్ పార్టీ నుంచి 14, బీఆర్ఎస్ నుంచి 8 మంది అభ్యర్థులు నామినేషన్ వేశారు.

**మేడ్చల్ జిల్లాలో..**

మేడ్చల్ జిల్లాలో మూడు మున్సిపాలిటీలు, 68 వార్డులు ఉన్నాయి. మొదటి రోజు 29 నామినేసన్లు దాఖలయ్యాయి. అందులో బీజేపీ పార్టీ నుంచి ముగ్గురు, కాంగ్రెస్ పార్టీ నుంచి 15, బీఆర్ఎస్ నుంచి 8 మంది నామినేషన్ దాఖలు చేశారు.

మున్సిపాలిటీల వారిగా దాఖలైన నామినేషన్ల వివరాలు..

| మున్సిపాలిటీ | వార్డులు | బీజేపీ | సీపీఐ(ఎం) | కాంగ్రెస్ | బీఆర్ఎస్ | ఇతరులు | మొత్తం |
|---|---|---|---|---|---|---|---|
| ఆమనగల్లు | 15 | 0 | 0 | 02 | 05 | 01 | 08 |
| చేవెళ్ల | 18 | 01 | 01 | 07 | 0 | 0 | 09 |
| ఇబ్రహీంపట్నం | 24 | 0 | 0 | 02 | 0 | 01 | 03 |
| మొయినాబాద్ | 26 | 01 | 0 | 04 | 01 | 0 | 06 |
| షాద్‌నగర్ | 28 | 0 | 0 | 02 | 04 | 0 | 06 |
| శంకర్‌పల్లి | 15 | 01 | 0 | 05 | 02 | 0 | 08 |
| కొడంగల్ | 12 | 0 | 0 | 0 | 0 | 0 | 0 |
| పరిగి | 18 | 01 | 0 | 01 | 0 | 0 | 02 |
| తాండూరు | 36 | 01 | 0 | 05 | 05 | 0 | 11 |
| వికారాబాద్ | 34 | 01 | 0 | 08 | 03 | 0 | 12 |
| అలియాబాద్ | 20 | 02 | 0 | 07 | 05 | 02 | 16 |
| ఎల్లంపేట్ | 24 | 01 | 0 | 03 | 0 | 0 | 04 |
| మూడుచింతలపల్లి | 24 | 01 | 0 | 05 | 03 | 0 | 09 |

# స్వేచ్ఛాయుత, నిష్పక్షపాత ఎన్నికలే లక్ష్యం



**మొదటిపేజీ తరువాయి...**

పరిశీలించారు. పోలింగ్ బూత్‌ల వద్ద ఓటర్లకు అవసరమైన మౌలిక సదుపాయాలు, ర్యాంపులు, రేలింగ్ ఏర్పాటు తదితర ఏర్పాట్లు సమర్థవంతంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. అలాగే పోలింగ్ కేంద్రాలుగా ఏర్పాటు చేయనున్న జిల్లా పరిషత్, మండల పరిషత్ పాఠశాలలను కూడా వారు పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్,ఎన్నికల అధికారి మను చౌదరి మాట్లాడుతూ... మున్సిపాలిటీలలో ఎన్నికలు ప్రశాంతంగా, స్వేచ్ఛాయుతంగా, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తిచేశామని తెలిపారు. ఎన్నికల సంఘం మార్గదర్శకాలను కచ్చితంగా అమలు చేస్తూ, ఓటర్లకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. అంతకుముందు మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్‌కు వచ్చిన సాధారణ ఎన్నికల పరిశీలకులు కొర్ర లక్ష్మికి జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి పూల మొక్క అందజేసి ఘనంగా స్వాగతం పలికారు.

# విలువైన ప్రభుత్వభూమిని కబ్జా దారుల నుండి కాపాడండి

- కీసర తహసిల్దార్ కు వినతిపత్రం సమర్పించిన కీసరమండలం అంబేద్కర్ సంఘం



**కీసర,మేజర్ న్యూస్,(జనవరి 28):** కోట్ల విలువచేసే ప్రభుత్వ భూమి అక్రమార్కులు కబ్జాలకు కాపాడుతున్నారని దానిని కాపాడి నాగారం పట్టణ ప్రజల అవసరాల కోసం వినియోగించాలని కీసర మండల అంబేత్కర్ సంఘం డిమాండ్ చేస్తుంది. బుధవారం కీసర రెవెన్యూ పరిధిలోని నాగారం పట్టణ సర్వే నంబరు 291లో అక్రమార్కులు నిర్మిస్తున్న ప్రహరీ గోడను నిలిపివేసి చర్యలు తీసుకోవాలని కోరుతూ కీసర మండలం అంబేద్కర్ సంఘం అధ్యక్షులు కర్రె గణేష్, ప్రధాన కార్యదర్శి మంచాల సంజీవలు తహశీల్దార్ యాదగిరిరెడ్డికి వినతి పత్రం సమర్పించారు. నాగారం సర్వే నెం: 291లో గల ప్రభుత్వ భూమి 1800 గజాల స్థలం కబ్జాకు గురవుతుందని, దాని విలువ సుమారు 20కోట్లు ఉంటుందన్నారు. గతంలో ఈ భూమిలో అక్రమ నిర్మాణాలు జరిగితే రెవన్యూ అధికారులు అధికారికంగా కూల్చివేశారని అన్నారు. కాని ఇపుడు గత రెండు రోజుల నుండి కొందరు వ్యక్తులు ఆ భూమిని తిరిగి కబ్జా చేస్తూ ప్రహరి, గదుల నిర్మాణాలు చేస్తున్నాన్నారు. 80గజాల లోపు ఇండ్ల నిర్మాణాలకు గత ప్రభుత్వం జీవో 58 కింద అవకాశం ఇస్తే సుమారు1800గజాల స్థలంకు ఏ విధంగా జీవో 59 కింద రెవెన్యూ అధికారులు రెగ్యులరైజ్ చేస్తారని ప్రశ్నించారు. ఆ ప్రభుత్వ భూమిని గత ప్రభుత్వం నాగారం ప్రజల అవసరాల కోసం విద్యుత్ శాఖ కార్యాలయంకు కేటాయించిందని గుర్తు చేశారు. ఆ భూమిపై కోర్ట్ లో కేసు కొనసాగడమే కాకుండా స్టే సైతం ఉందని ఆ క్రమంలో అక్రమంగా నిర్మాణాలు చేస్తుండటం ఏంటని ప్రశ్నించారు. అక్కడ నిర్మించిన ప్రహరిని రెవెన్యూ అధికారులు అధికారికంగా తొలగించిన చోట తిరిగి కబ్జాదారులు నిర్మాణాలు చేపడితే వారిపై కఠినమైన చర్యలు తీసుకోవాలి కోరారు. నిర్లక్ష్యం వహిస్తే కీసర మండల అంబెద్కర్ సంఘం ఆధ్వర్యంలో నాగారం పట్టణ ప్రజల అవసరాల కోసం 1800గజాల స్థలం కాపాడుకునేందుకు జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నాకు దిగుతామని హెచ్చరించారు. కార్యక్రమంలో కీసర మండల అంబేద్కర్ సంఘం ఉపాధ్యక్షులు గోరంటి ప్రవీణ్, బత్తుల ఆంజనేయులు పాల్గొన్నారు.

# 'సూర్య' కథనానికి స్పందన


సూర్య
www.suryaa.com
28 Jan 2026 - Page 8

ఆర్అండ్‌బి రోడ్డుపై అడ్డగోలు వ్యవహారం

- ఇష్టారాజ్యంగా గుంతలు, స్థంబాలు
- చోద్యం చూస్తున్న అధికారులు

జీపి దర్గా , దూసకల్ రోడ్డు జంక్షన్ వద్ద రోడ్డుపైనే వేసిన స్తంబాలు

షాద్‌నగర్, మేజర్‌న్యూస్ (జనవరి 27): ప్రజా ప్రయోజనాల కోసం ఉపయోగించే ఆర్అండ్‌బి రహదారులపై అనుమతులు లేకుండా ఎలాంటి పనులు చేసినా

అనుమతులు లేవు, చర్యలు తీసుకుంటాం – ఆర్అండ్‌బి ఈఈ రవీంద్ర కుమార్

**మొదటిపేజీ తరువాయి...**

విద్యుత్ స్థంబాలు, టవర్లు ఏర్పాటు చేయడం పట్ల కాంట్రాక్టర్ పై ఫీర్యాదు చేసినట్లు తెలుస్తుంది. ప్రభుత్వానికి అదనపు ఖర్చుకు మరియు రహదారి భద్రతకు ముప్పు వాటిల్లనుంది. అయితే సూర్య కథనానికి సంభదిత అధికారులు స్పందించి ఆయా గ్రామాల ఆర్ అండ్‌బీ రోడ్లపై తనిఖీలు చేపట్టగా అక్రమంగా అనుమతులు లేకుండా ప్రయివేటు వ్యక్తులు స్థబాలు, టవర్లు ఏర్పాటు చేస్తున్నట్లు అధికారులు గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకునేందుకు సమాయత్తం అవుతున్నారు. ప్రజా ప్రయోజనాలను కాపాడడమే లక్ష్యంగా సూర్య దినపత్రిక ప్రత్యేక కథనాలు ప్రచురణ పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. అవినీతీ అక్రమాలను నిరతరం ప్రజల ముందుకు తీసుకొచ్చి వాటి పరిష్కారానికి కృషి చేస్తున్న పత్రిక ఓరవడికను అభినందిస్తున్నారు.

# మహిళల అభివృద్దే ప్రభుత్వ లక్ష్యం

- నందారం సర్పంచ్ బంటు స్నేహ సుధారాణి రాజ్ గోపాల్



**దౌల్తాబాద్, మేజర్ న్యూస్(జనవరి 28):** మహిళల అభివృద్దే ప్రభుత్వ లక్ష్యమని నందారం సర్పంచ్ బంటు స్నేహ సుధారాణి రాజ్ గోపాల్ అన్నారు.బుధవారం మండలంలోని నాదారం గ్రామంలో ఆమె ఇందిరమ్మ చీరలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతుందన్నారు. తెలంగాణ ప్రభుత్వం తరఫున ఆడబిడ్డలకు చీర పెట్టి గౌరవించాలని భావించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారాధ్యంలో ప్రజా ప్రభుత్వం రాష్టం లో కోటి మంది ఆడబిడ్డలకు కోటి చీరలు పంపిణీ కార్యక్రమనికి శ్రీకారం చుట్టిందన్నారు.18 ఏళ్ల నిండిన ప్రతి మహిళకు ఇందిరమ్మ చీరలను పంపిణీ చేయనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో సిసి రాజు, మహిళా సంఘలా అధ్యక్షులు,గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**మొమిన్‌పేట్, మేజర్ న్యూస్ (జనవరి28):** మండల కేంద్రంలో ఏజెర్ ఫంక్షన్ హాల్లో 1988-89 జడ్.పి.హెచ్.ఎస్ మోమిన్ పేట,పాఠశాలలో చదివిన 1988-89 బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. అప్పటి ఉపాధ్యాయులను పూర్వ విద్యార్థులు ఘనంగా స్వాగతం పలికి వేదిక పైకి తీసుకువచ్చి ఆసీనులను చేశారు. పూర్వ విద్యార్థులు ఉపాధ్యాయులను ఘనంగా సన్మానం చేసి పాదాభివందనం చేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ 37 సంవత్సరాల తర్వాత పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించడం నిజంగా పూర్వ విద్యార్థుల గొప్పతనం, చైతన్యం చూస్తుంటే, మా సంతోషానికి అవధులు లేవన్నారు. మోమిన్ పేట పాఠశాల లో 89వ, బ్యాచ్, పూర్వ విద్యార్థుల తో అవినావ భావ సంబంధం ఉందన్నారు. అప్పటినుండి ఇప్పటివరకు మమ్మల్ని మర్చిపోకుండా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనానికి ఆహ్వానించి ఘనంగా సన్మానించి గురు భక్తిని చాటుకున్న పూర్వ విద్యార్థులకు మా జీవిత పర్యంతం మా ఆశీస్సులు ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో అప్పటి ప్రధాన ఉపాధ్యాయులు సతీష్ చంద్ర, ఉపాధ్యాయులు, ఎస్ నారాయణ రెడ్డి, వీరేశం, జగన్నాథరావు, వీరన్న, రామాంజనేయులు, సత్యనారాయణ, వెంకట్రాంరెడ్డి, బాలకృష్ణారెడ్డి, సమద్, మోమినిపేట స్థానిక సర్పంచ్ సంధ్య సుభాష్ గౌడ్, ఉపసర్పంచ్ వెంకట్ రెడ్డి, పాఠశాల పూర్వ విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేదల స్వయం జీవనోపాధి కోసం పనిచేస్తాం

- చేతన ఫౌండేషన్ చైర్మెన్ రవికుమార్ వెనేగల్ల
- యుఎస్ ఫౌండేషన్ చైర్మెన్ ఎర్ర సుధాకర్‌రెడ్డి



తలకొండపల్లి, మేజర్‌న్యూస్ (జనవరి 28) : స్వయం ఉపాధితో కుటుంబం పోషణ కోసం పనిచేస్తున్న నిరుపేద కుటుంబాల ఉపాధి కోసం కృషి చేస్తామని చేతన ఫౌండేషన్ చైర్మెన్ రవికుమార్, యుఎస్ ఫౌండేషన్ చైర్మెన్ ఎర్ర సుధాకర్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని దేవకి గార్డేన్లో బుదవారం చేతన ఫౌండేషన్, యుఎస్ ఫౌండేషన్ ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ముఖ్య అథితిగా హాజరై ఫౌండేషన్ వారు ఏర్పాటు చేసిన 40 కుట్టు మిషన్‌ల్లు, 12 తోపుదు బండ్లు, 1ట్రై సైకిల్ పంఫిణీ చేవారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయనరెడ్డి మాట్లాడుతూ చేతన ఫౌండేషన్ చైర్మెన్ రవి కుమార్, యుఎస్ ఫౌండేషన్ చైర్మెన్ ఎర్ర శ్రీనివాస్‌రెడ్డి, నిరుపేదల స్వయం ఉపాధి కోసం కుట్టు మిషన్‌లు, తోపుడు బండ్లు, వికలాంగులకు ట్రై సైకిళ్లు పంపిణీ చేసి వారికి ప్రోత్సాహం అందించడం చాలా అభినందనీయమని ఇలాంటి కార్యక్రమాలు చేసే ప్రతి ఒక్కరికి తన అభినందనలు ఉంటాయని అన్నారు. భవిషత్తులో ఇలాంటి కార్యక్రమాలో కల్వకుర్తి నియోజకవర్గంతో పాటు, తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఇలాంటి కార్యక్రమాలు చేపట్టాలని, తాను ఫౌండేషన్ సభ్యులకు అండగా ఉంటానని బరోసా ఇచ్చారు. పేదలకు ఉపయోగపడే మంచి కార్యక్రమాలకు తాను ఎల్లప్పుడు అండగా ఉంటానని ఎమ్మెల్యే తెలిపారు. అదేవిధంగా చేతన ఫౌండేషన్ చైర్మెన్ వెనేగల్ల రవి కుమార్ మాట్లాడుతూ నిరుపేద విద్యార్థులకు ల్యాప్టాప్, అనాధాశ్రమాల్లో అన్నదాన కార్యక్రమాలు, నిరుపేదలకు కుట్టు మిషన్‌ల్లు, చిన్న వ్యాపారులకు తోపుడు బండ్లు, అందజేస్తు వారికి ఫౌండేషన్ సహకారంతో అండగ నిలుస్తామన్నారు. అదేవిధంగా యుఎస్ ఫౌండేషన్ చైర్మెన్ ఎర్ర శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల భలోపేతమే లక్ష్యంగా, వాటి మౌళిక సదుపాయాల కల్పనే ధ్యేయంగా పాఠశాలలు, కళాశాలలకు పెయింటింగ్, స్పోర్ట్స్ మెటీరియల్, సైన్స్ ల్యాబ్ మెటీరియల్స్, వాటర్ ఫిల్టర్ల్, అందజేస్తు పేద ప్రజల అబివృద్ధి కోసం చేతన ఫౌండేసన్‌తో కలిసి స్వయం ఉపాధి కోసం కుట్టు మిషన్‌ల్లు, తోపుడు బండ్లు, ట్రై సైకిళ్లు అందజేస్తు మరిన్ని కార్యక్రమాతో త్వరలో





మెదలు పెడతామని యుఎస్ చైర్మెన్ శ్రీనివాస్‌రెడ్డి తెలియజేశారు. ఈ సందర్భంగా పౌండేషన్ చైర్మెన్‌లు రవికుమార్, శ్రీనివాస్‌రెడ్డిలను ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయనరెడ్డి శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ కార్యదర్శి మాజీ సర్పంచ్ బండి రఘుపతి, సీతారామయ్య, సురేష్, యార్టగడ్డ వెంకటరమణ, తలకొండపల్లి తహసీల్దార్ రమేష్, ఎంపిడిఓ శ్రీకాంత్, మండల కాంగ్రెస్ అద్యాక్షులు డోకూరి ప్రభాకర్‌రెడ్డి, జిల్లా ఉపాద్యాక్షులు భగవాన్‌రెడ్డి, కిసాన్ సెల్ రాష్ట్ర కార్యదర్శి మెహన్‌రెడ్డి, పిఎసిఎస్ చైర్మెన్ కేశవరెడ్డి, మాజీ ఎంపిపి లక్ష్మిదేవి రఘురాములు, పిసిసి సభ్యులు అయిళ్ళ శ్రీనివాస్‌గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ యాట నర్సింహ్మా, సభ్యులు శ్రీరామ్, రమేష్, యాదగిరి, మూడావత్ శివ, లక్ష్మయ్య, మార్కెట్ కమిటి డైరెక్టర్లు అజీమ్, అంజయ్యగుప్త, దేవుని పడకల్ మాజీ సర్పంచ్ కాడమోని శ్రీశైలం, నాయకులు రాజురెడ్డి, జోగు రమేష్, విజేందర్, డేవిడ్, పాండురంగారెడ్డి, రమాదేవి, జగ్గారెడ్డి, బోళ్ళ యాదగిరి, తుమ్మ నర్సింహ్మా, అజీజ్, ఆరీఫ్, ప్రధీప్‌రెడ్డి, గణేష్, మేరిగ గోపాల్, యాదయ్యగౌడ్, దాసరి యాదయ్య, శ్రీనివాస్, వెంకటాపూర్ వెంకటయ్య, మహిళలు, తదితరులు పాల్గోన్నారు.

## షాద్‌నగర్ మున్సిపల్ పీఠం బీఆర్‌ఎస్‌దే... : మాజీ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్



ఫరూఖ్‌నగర్, మేజర్‌న్యూస్( జనవరి 28) :షాద్‌నగర్ మున్సిపల్ పీఠం బీఆర్‌ఎస్‌దే అని, కాంగ్రెస్ పార్టీని ప్రజలు నమ్మెపరిస్థితి లేదని మాజీ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ అన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో బిఆర్‌ఎస్ అభ్యర్థులు ఘన విజయం సాధించనున్నారని, బీఆర్‌ఎస్ ప్రబుత్వ హయాంలోనే చేపట్టిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలే ఇందుకు నిదర్శనం అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ రెండేళ్ల ప్రభుత్వ పాలనలో ప్రజలకు ఇచ్చిన హామీలు అదిగో ఇదిగో అంటూ మభ్యపెట్టడం తప్ప మరోకటి లేదని అన్నారు. మెజార్టీ సీట్లు సాధించి తిరిగి షాద్‌నగర్ మున్సిపల్ పీఠాన్ని నిలబెట్టుకుంటామని, ప్రతి కార్యకర్త బీఆర్‌ఎస్ అభ్యర్థుల గెలుపు కృషి చేయాలని సూచించారు.

బీజేపీ నేతలు బీఆర్‌ఎస్ చేరిక...

భారతీయ జనతా పార్టీ నాయకుడు బుధవారం బీఆర్‌ఎస్ పార్టీలో చేరారు. పార్టీ కార్యలయంలో పార్టీలో చేరిన బీజేపీ నేతలు శానమోని ప్రభాకర్, అయ్యప్ప, రియాజ్‌లకు మాజీ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ బీఆర్‌ఎస్ కండువా కప్పి ఆహ్వానించారు. మున్సిపల్ ఎన్నికల సమయంలో ఇతర పార్టీల నుంచి బీఆర్‌ఎస్‌లో నేతలు చేరడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నేతలు రాజవరప్రసాద్, చిన్నయాదగిరి, చంద్రశేఖర్ తదితరులు పాల్గోన్నారు.

# రాజకీయాల్లో నవ విప్లవం రావాలి

- యువత, మహిళలకు జాగృతి పెద్దపీట
- జాగృతి రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు కప్పాటి పాండురంగారెడ్డి

కందుకూరు, మేజర్‌న్యూస్( జనవరి 28): సంక ల్పం సేవా తత్పరత కలిగిన యువత రాజకీయాల్లోకి వచ్చినప్పుడే సమాజంలో నిజమైన మార్పు మొదలవుతుందని జాగృతి రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు కప్పాటి పాండురంగారెడ్డి అన్నారు.బుధవారం నాయకులు కుమ్మరి శివశంకర్, ఉండెల బాబురావుతో కలిసి ప్రస్తుత రాజకీయ పరిస్థితిలపై కప్పాటి స్పందిస్తూ యువతరం ముందుకు రావల్సిన ఆవశ్యకత ఎంతైన ఉందన్నారు.ఒకప్పుడు విలువలతో కూడిన రాజకీయాలు ఉండేవని,నేడు అవి కరువుతున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తరం మారుతున్న కొత్త ఆలోచన లు,కొత్త ఆకాంక్షలు కలిగిన యువత రాజకీయాల్లోకి రావడం చారిత్రక అవసరమని తెలిపారు.ఆధునిక అవసరాలకు అనుగుణంగా పని చేసే యువ నాయకత్వాన్ని ప్రోత్సహించడం ద్వారానే భవిష్యత్ తెలంగాణకు బలమైన పునాదులు వేయగలవని, రేపటి తరానికి ఆదర్శంగా నిలవగలమని ధీమా వ్యక్తం చేశారు.ప్రజాస్వామ్యంలో పార్లమెంటరీ విధానం



ద్వారానే సామాజిక విప్లవం సాధ్యమని నమ్మి కల్వకుంట్ల కవిత జాగృతిని రాజకీయ వేదికగా తీర్చిదిద్దుతున్నారని వెల్లడించారు.నూతన ప్రస్థానంలో యువతకు పెద్దపీట వేస్తూ మహిళలకు సముచిత స్థానం కల్పిస్తూ ఉద్యమకారుల ఆకాంక్షలకు అనుగుణంగా అడుగులు వేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర రాజకీయాల్లో ఒక నూతన ఒరవడి సృష్టించి,చరిత్రలో నిలిచిపోయేలా పనిచేయాలన్న కృత నిశ్చయంతో ఉన్నామని,ఈ సామాజిక రాజకీయ యజ్ఞంలో యువత పెద్ద ఎత్తున భాగస్వాములు కావాలని పాండురంగారెడ్డి పిలుపునిచ్చారు.

## ఘనంగా వేంకటేశ్వరస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు



మణికొండ , మేజర్ న్యూస్ (జనవరి 28): షేక్‌పేట ఓయూ కాలనీలోని శ్రీదేవి భూదేవి సహిత వెంకటేశ్వర స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు నిర్వహించగా రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ అభివృద్ధే లక్ష్యం : సర్పంచ్ దేవేందర్‌నాయక్



మహేశ్వరం,మేజర్‌న్యూస్(జనవరి 28): గ్రామాభివృద్దే ప్రధాన లక్ష్యమని సర్పంచ్ ఎం దేవేందర్‌నాయక్ అన్నారు. బుధవారం మండలంలోని గంగారం గ్రామంలో ఇందిరమ్మ ఇల్లుకు భూమి పూజ చేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ దేవేందర్ నాయక్ మాట్లాడుతూ..ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతుందని తెలిపారు. ఉచిత కరేంట్, ఉచిత బస్సు ,రైతులకు రైతు భరోసా,రుణమాఫి ఇందిరమ్మ ఇల్లు వంటి అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తుంద ని అన్నారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మహేందర్, ఎం పాండు, ఎం మోహన్,ధర్మ, శ్రీనివాస్, గోపి, రవి, శ్రీను, గోపాలు,రాజా,పంచాయితి కార్యదర్శి నవీన్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## సమ్మక్క సారలమ్మ జాతరలో పాల్గొన్న తోకల శ్రీనివాస్ రెడ్డి నిరుడు శేఖర్ ముదిరాజ్



గండిపేట్ మేజర్ న్యూస్ (జనవరి 28) రాజేంద్రనగర్ పరిధిలోని మానసా హిల్స్ లో నిర్వహిస్తున్న సమ్మక్క సారలమ్మ జాతరలో రాజేంద్రనగర్ నియోజకవర్గం బిజెపి తోకల శ్రీనివాస్ రెడ్డితో కలిసి అమ్మవార్లను దర్శనం చేసుకున్న కిస్మత్పూర్ మాజీ ఉపసర్పంచ్ నిరుడు శేఖర్ ముదిరాజ్ లు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... సమ్మక్క సారలమ్మ ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ప్రత్యేక పూజలు చేయించామని ఈ కార్యక్రమంలో నిరుడు పవన్ సాయి,నాగరాజు రెడ్డి,నిరుడు కిరణ్, సాయి,గణేష్,గంగాని అరుణ్,సదానంద్,ఈగ లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## సమ్మక్క సారలమ్మ జాతరలో పాల్గొన్న ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్



గండిపేట్ మేజర్ న్యూస్ (జనవరి 28) రాజేంద్రనగర్ పరిధిలోని మానస హిల్స్ లో నిర్వహిస్తున్న సమ్మక్క సారలమ్మ జాతరలో బుధవారం మాజీ కార్పొరేటర్ గోకరి శ్రీలత సురేష్ గౌడ్ లతో కలిసి అమ్మవార్లను దర్శనం చేసుకున్న ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్. ఈ కార్యక్రమంలో బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ మేయర్ బుర్ర మహేందర్ గౌడ్ స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అజయ్ యాదవ్ నేతృత్వంలో కాంగ్రెస్ ప్రచార శంఖారావం

- మూడుచింతలపల్లి 9, 10వ వార్డుల్లో కాంగ్రెస్ అభ్యర్థుల తొలి రోజు ప్రచారం



ప్రచార కార్యక్రమంలో అజయ్ యాదవ్,కాంగ్రెస్ శ్రేణులు



మాజీ మేయర్ అజయ్ మహిళా ఓటర్ లతో ప్రచారం

**శామిర్ పేట, మేజర్ న్యూస్ (జనవరి 28):** మూడుచింతలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 9వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పెద్ది రెడ్డి శ్రీలత వెంకట్ రెడ్డి, 10వ వార్డు అభ్యర్థి ఎం. గోవర్ధన్ రెడ్డిల తొలి రోజు ఎన్నికల ప్రచారం బుధవారం ఉత్సాహంగా ప్రారంభమైంది.కేశ్వా పూర్ లోని 9, 10వ వార్డుల్లో నిర్వహించిన ఈ ప్రచార కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ ప్రచారానికి బోడుప్పల్ మాజీ మేయర్, మూడుచింతలపల్లి మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ ప్రచార కమిటీ ఇంచార్జ్ తోటకూర అజయ్ యాదవ్ నేతృత్వం వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని, మున్సిపాలిటీ అభివృద్ధి కోసం ప్రజలు కాంగ్రెస్ అభ్యర్థులను ఆశీర్వదించాలని కోరారు. ప్రజల సమస్యలను గుర్తించి పరిష్కరించే బాధ్యతాయుత పాలన కాంగ్రెస్‌తోనే సాధ్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మార్కెట్ కమిటీ చైర్మన్ నర్సింహులు యాదవ్, మున్సిపాలిటీ కాంగ్రెస్ అధ్యక్షులు దోసకాయల వెంకటేష్, వార్డు ఇంచార్జులు మల్లెపూల శ్రీకాంత్ యాదవ్, ముప్ప రామ రావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొని అభ్యర్థులకు సంపూర్ణ మద్దతు ప్రకటించారు.

## డ్వాక్రా మహిళలకు కోడి పిల్లల పంపిణీ

- డిపిఎం శేఖర్



**యాలాల్, మేజర్ న్యూస్(జనవరి 28):** గ్రామీణ మహిళల ఆర్థిక స్వావలంబన దిశగా మరో ముందడుగు పడింది.యాలాల్ మహిళా సమాఖ్య భవన్ డ్వాక్రా మహిళా సంఘాల సభ్యులకు కోడి పిల్లలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా డిపిఎం శేఖర్ మాట్లాడుతూ...కోడి పెంపకం ద్వారా మహిళలు అదనపు ఆదాయం పొందడంతో పాటు కుటుంబ ఆర్థిక స్థితి మెరుగుపడుతుందని తెలిపారు.ప్రభుత్వం అమలు చేస్తున్న ఈ పథకం మహిళల జీవనోపాధికి బలాన్నిస్తుందని అన్నారు.కోడి పిల్లల పంపిణీ కార్యక్రమంలో డ్వాక్రా మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆనందం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఏపిఎం శ్రీనివాస్ రెడ్డి, మహిళా సంఘం అధ్యక్షురాలు వనమాల, అకౌంటెంట్ చిరంజీవి, డ్వాక్రా సంఘాల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# నిధులు మంజూరు చేస్తేనే పనులు చేస్తాం

- పంచాయతీలల్లో నిధులు లేనిది పనులు ఏలా చేయాలి
- సమావేశంలో సర్పంచ్‌ల ఆవేధన
- మిషన్ భగీరథ నీరు సక్రమంగా రావడం లేదని గోళ గోళ



మాట్లాడుతున్న ఎంపీడీఓ రతన్‌సింగ్

**పెద్దేముల్,మేజర్ న్యూస్ (జనవరి 28):** గ్రామ పంచాయతీల్లో చిల్లి గవ్వ లేదు ... రెండేళ్ల నుండి ప్రభుత్వం నిధులు మంజురు చేయక గ్రామ పంచాయతీలు అప్పులతో కురుక పోతున్నాయి... డబ్బులు లేనిది పనులు చేలా చేయాలంటు కొత్త సర్పంచ్‌లు వాపోతున్నారు. బుదవారం పెద్దేముల్ మండల పరిషత్ కార్యాలయంలో కొత్త సర్పంచ్‌లకు వేసవి కాలంలో ముందస్తు తాగునీటి సమస్యపై అవగాహణ కార్యక్రమాన్ని మండల అభివృద్ధి, మిషన్ భగీరథ, ఆర్‌డబ్లుఎస్ అధికారులు ఎంపీడీఓ రతన్‌సింగ్, రామకృష్ణ , ధీజర్‌లు తాగునీటి సమస్యపై యాక్షన్ ఫ్లాన్ నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు అధికారులు మాట్లాడుతూ వేసవి కాలంలో తాగునీటి సమస్య లేకుండా పిబ్రవరి 1 నుండి 20తేది వరకు యాక్షన్ ఫ్లాన్ కార్యక్రమాన్ని గ్రామాలల్లో నిర్వహించాలన్నారు. ఇందుకు గ్రామ సర్పంచ్‌లు , గ్రామ స్థులు సహకరించాలని కోరారు. మిషన్ భగీరథ నీటి సమస్య లేకుండా చుస్తామని అధికారులు చెప్పడంతో గత ఏడాది నుండి గ్రామాలకు మిషన్ భగీరథ నీరు సక్రమంగా అందడం లేదని, ఈ విషయాన్ని సంబందిత అధికారులకు పిర్యాదులు చేసిన లాభం లేదని, ముఖ్యంగా పండుగల సమయంలో మిషన్ భగీరథ నీరు రాక ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారని పెద్దేముల్, మంబాపూర్, కందనెల్లి, ఇందూరు, జైరాంతండా,బుద్దారం,మన్‌సాన్‌పల్లి, హన్మాపూర్‌తో పాటు పలు గ్రామాల సర్పంచ్‌లు వీవై. నర్సిములు, సురేష్, రాములు, వెంకట్‌తో పాటు పలువురు వాపోయారు. మిషన్ భగీరథ ట్యాంకుల వద్ద కొత్త బోరులు మంజురు చేయాలని , మిషన్ భగీరథ నీరు రాని సమయంలో బోరుల ద్వార ట్యాంకులకు నీటిని తరలించి గ్రామ ప్రజలకు సకాలంలో తాగునీరు అందచేయడం జరుగుతుందని సర్పంచ్‌లు అధికారులకు కోరారు.ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని సర్పంచ్‌లు ఎంపీడీఓ రతన్‌సింగ్‌కు కోరారు.గ్రామ



నిధులు లేనిది పనులు ఏలా చేయాలని ప్రశ్నిస్తున్న పెద్దేముల్ సర్పంచ్ నర్సిములు

పంచాయతీలల్లో ఫండింగ్ లేనిది పనులు ఏలా చేస్తారని పలువురు సర్పంచ్‌లు ప్రశించారు. అంతేగాకుండా మిషన్ భగీరథ నీటి సరఫరా గ్రామాల మ్యాఫ్‌లు కూడ పంచాయతీల్లో ఉండాలని పలువురు కోరారు.కందనెల్లి గ్రామంలో నాలుగు



పాల్గోన్న పలు గ్రామాల సర్పంచ్, పంచాయతి అధికారులు

ట్యాంకులు ఉన్నా కేవలం రెండు ట్యాంకులు మాత్రం పనిచేస్తున్నాయని, మరో రెండు ట్యాంకులు పూర్తి స్థాయిల్లో పైపులైన్ లేక పనిచేయడం లేదని కందనెల్లి సర్పంచ్ తెలియచేశారు.మంబాపూర్ గ్రామంలోని కొన్ని వార్డులకు మిషన్ భగీరథ నీరు రాక ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారని, వెంటనే నీటి సమస్యను పరిష్కరించాలని మంబాపూర్ సర్పంచ్ కోరారు. సిద్దన్నమడుగుతండా, ఓంమ్లానాయక్‌తండాలో తాగునీటి సమస్యతో పాటు మూగ పశువులకు నీటి సమస్య రాకుండా చుడాలని ఆయా గ్రామాల సర్పంచ్‌లు విజయ్, సుమిత్ర రాథోడ్‌లు అధికారులకు కోరారు. తప్పకుండా నీటి సమస్య విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళుతామని అధికారులు తెలియచేశారు.

# ప్రచారంలో బీఆర్ఎస్ జోరు

- ఎల్లంపేట్ లో మల్లారెడ్డి సుడిగాలి పర్యటన
- 15వ వార్డులో బీఆర్ఎస్ గెలుపు ఖాయం : మల్లారెడ్డి



ఎల్లంపేట్ మున్సిపాలిటీలో ఎమ్మెల్యే మల్లారెడ్డి పర్యటన

**మేడ్చల్, మేజర్ న్యూస్ (జనవరి 28):** ఎల్లంపేట మున్సిపల్ ఎన్నికల్లో మాజీ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి ప్రచారంలో తనదైన శైలిలో దూసుకుపోతున్నారు. ఎల్లంపేట మున్సిపాలిటీ పరిధిలోని 15వ వార్డు లింగాపూర్, ధర్మాజీగూడెం, నూతనకల్ ప్రాంతాల్లో బీఆర్ఎస్ అభ్యర్థిగా కోరుపత్తి సత్తయ్యను ప్రకటించారు. ఈ సందర్భంగా మల్లారెడ్డి మాట్లాడుతూ, 15వ వార్డులో బీఆర్ఎస్ అభ్యర్థి గెలుపు ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ పాలనలో గ్రామాలు, పట్టణాలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాయని, గత రెండేళ్ల కాంగ్రెస్ పాలనలో పల్లెలు, పట్టణాలు అభివృద్ధిలో వెనుకబడిపోయాయని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ మోసపూరిత హామీలతో అధికారంలోకి వచ్చి ఒక్క హామీ కూడా నెరవేర్చలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం గ్రామంలో ఇంటింటా తిరుగుతూ వృద్ధులు, మహిళల యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. అభివృద్ధి పనులపై స్థానిక పెద్దలతో ముచ్చటించారు. కేసీఆర్ హయాంలో పల్లెలు పచ్చగా ఉండేవని, ప్రస్తుతం ఎక్కడ చూసినా చెత్తాచెదారంతో గ్రామాలు నిండిపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా బీఆర్ఎస్ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ సందర్భంగా ఇతర పార్టీల నుంచి భారీ ఎత్తున నాయకులు, కార్యకర్తలను బీఆర్ఎస్ పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ అభ్యర్థి కోరుపత్తి సత్తయ్యతో పాటు బైరి సంజీవయ్య, ఉప్పరిపల్లి రవి, గొల్ల మల్లేష్, తలారి అశోక్, కుమార్, యాదగిరి, శ్రీనివాస్, వీరేష్, విగ్నేష్, కృష్ణ, మహేష్, జితేందర్ సింగ్, పల్లి సంజీవయ్య, రాపోలు కృష్ణ, బేకు రాములు, కాంతి శంకర్, కనకల్ల మహేష్, మల్లేష్, ఆంజనేయులు, శివకుమార్, నర్సింగ్, నగేష్ తదితరులు పాల్గొన్నారు.

## వాటర్ ట్యాంక్ నిర్మాణానికి భూమి పూజ చేసిన కాడ అధికారి వెంకట్‌రెడ్డి

**దౌల్తాబాద్, మేజర్ న్యూస్(జనవరి 28):** మండలంలోని దేవర్ పాస్లబాద్ మరియు చంద్రకాల్ బిచ్చుల్,దౌల్తాబాద్ గ్రామంలో వాటర్ ట్యాంక్ నిర్మాణనికి కాడ అధికారి వెంకట్ రెడ్డి భూమి పూజ చేశారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మాట్లాడుతూ గ్రామంలో నీటి సమస్య కొరత లేకుండా మండలం లోనీ వివిధ గ్రామాలలో నాలుగు ట్యాంకులు కోటి రూపాయలతో ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.ఎండాకాలంలో వాటర్ కొరకు ప్రజలు ఇబ్బంది పడకుండా నీటి కొరత ఉన్న గ్రామల్లో వాటర్ ట్యాంకులు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వెంకట్రావు,జంగం వీరన్న,మార్కెట్ కమిటీ చైర్మన్ అంబయ్య,మాజీ సర్పంచ్ వెంకట్రాములు,సర్పంచ్ కూరా రాజు,సర్పంచ్ ప్రమోద్ రావు,సర్పంచ్ రోజా రమేష్,యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రెడ్డి శ్రీనివాస్, ఏ.మల్లేశం,రాజశేఖర్ రెడ్డి,ఉప సర్పంచ్ కోలుముల శ్యామప్ప, చెల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు డి.రాజప్ప,పాండు,ఏఈ రవికుమార్, డిఈ శశాంక్ మిశ్రా ,శివ సాయి తేజ,వార్డ్ సభ్యులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# స్కూల్ బస్సు బోల్తా విద్యార్థులు సేఫ్..





- విద్యార్థులకు తృటిలో తప్పిన పెను ప్రమాదం
- ఫిట్‌నెస్‌లేని బస్సుల వల్లే తరచూ స్కూల్ బస్ ప్రమాదాలు
- ఆర్టీఏ అధికారుల నిర్లక్ష్యంతో స్కూల్ బస్సు ప్రమాదాలు




మొయినాబాద్ మేజర్ న్యూస్( జనవరి 28 ) స్కూల్ బస్ బోల్తా పడి పలువురు విద్యార్థులకు గాయాలైన సంఘటన మొయినాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని మృగవని పార్కు వద్ద చోటుచేసుకుంది హైదరాబాద్ బీజాపూర్ హైవే పై స్కూల్ బస్ బోల్తా పడిందన్న విషయం తెలుసుకున్న ఫ్యూచర్ సిటీ డిసిపి యోగేష్ గౌతమ్ మొయినాబాద్ సీఐ పవన్ కుమార్ రెడ్డి పోలీస్ సిబ్బంది హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకున్నారు బస్సులో ఉన్న విద్యార్థులను వాహనదారుల సహాయంతో అందరినీ బస్సులో నుండి బయటకి తీసి గాయపడిన వారిని సమీపంలోని సాదన్ ఆసుపత్రికి తరలించారు బస్సులో ఉన్న విద్యార్థులు ఒక్కసారిగా బస్సు బోల్తా పడడంతో ఉలికిపడి భయభ్రాంతులకు గురై రోదించడం మొదలు పెట్టారని ప్రత్యక్ష సాక్షులు వివరించారు ఈ సందర్భంగా డిసిపి యోగేష్ గౌతం మాట్లాడుతూ గండిపేట్ మండల్ జిహెచ్ఎంసి పరిధిలోని బండ్లగూడ జాగీర్ లో గల హైదరాబాద్ స్కూల్ ఆఫ్ ఎక్సెన్స్ స్కూల్ అన్యువల్ డే ఫంక్షన్ ఉండడంతో విద్యార్థులు డాన్స్ ప్రాక్టీస్ కొరకు టి జి 07 వి 29 35 నెంబర్ గల స్కూల్ బస్లో మొయినాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని అజిత్ నగర్ చౌరస్తాలో గల చాందిని గార్డెన్ వచ్చి తిరిగి వెళుతున్న సమయంలో అజీజ్ నగర్ రెవెన్యూ పరిధిలో గల మృగవాని పార్కు వద్ద కు రాగానే బస్సు వెంకటయ్యర్ పుంషర్ కావడంతో రోడ్డు మధ్యలో డివైడర్ పై ఉన్న స్తంభాన్ని వేగంతో బస్సు ఢీకొట్టడంతో బస్సు ముందు భాగంలో ఉన్న రెండు టైర్స్ కనెక్టింగ్ రాడ్ తో సహా ఊడిపోవడంతో బస్సు బోల్తా పడిందన్నారు బస్సు బోల్తా పడినప్పుడు బస్సులో 25 మంది విద్యార్థులు ఒక స్కూల్ ఆయమ్మ డ్రైవర్ ఉన్నారు విద్యార్థుల్లో సుమారు 15 మందికి చిన్నచిన్న స్వల్ప గాయాలు కావడంతో సమీపంలోని సాధన ఆస్పత్రికి చికిత్స నిమిత్తం తరలించామని తెలిపారు ఏది ఏమైనా విద్యార్థులకు పెను ప్రమాదమే తప్పిందని ఆయన అభిప్రాయపడ్డారు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు ప్రమాదం కారణంగా హైదరాబాద్ బీజాపూర్ హైవే పై భారీ ట్రాఫిక్ జామ్ అయింది

విద్యార్థులకు పెను ప్రమాదమే తప్పింది.... చేవెళ్ల ఇన్చార్జ్ ఆర్డిఓ వెంకట్ రెడ్డి.

మృగవని పార్క్ వద్ద స్కూల్ బస్ పల్టీ కొట్టిన విషయం తెలుసుకున్న చేవెళ్ల ఇన్చార్జి ఆర్డీవో వెంకటరెడ్డి మొయినాబాద్ తాసిల్దార్ గౌతం కుమార్ హుటా హుటిన సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించారు విద్యార్థులకు ఎవరికైనా ఏమైనా ప్రమాదం జరిగిందా అన్న విషయాన్ని అక్కడున్న పోలీసులను ప్రత్యక్ష సాక్షులను అడిగి తెలుసుకున్నారు ఎవరికి ఎలాంటి పెను ప్రమాదం జరగలేదు బస్సులో ఉన్న కొందరు విద్యార్థులకు స్వల్ప గాయాలు అయ్యాయని తెలుసుకొని వారు ఊపిరి పీల్చుకున్నారు ఈ సందర్భంగా ఆర్డీవో వెంకటరెడ్డి మాట్లాడుతూ ఏదిఏమైనా విద్యార్థులకు పెను ప్రమాదమే తప్పిందన్నారు ముఖ్యంగా పాఠశాల యాజమాన్యాలు బస్సులను ఎప్పటికప్పుడు చెక్ చేస్తూ అనుభవమున్న డ్రైవర్లను తీసుకోవాలన్నారు

పాఠశాల యాజమాన్యాలకు ఫీజుల మీద ఉన్న శ్రద్ధ పిల్లల బాధ్యత లేదు ముఖ్యంగా ఆర్టీఏ అధికారులు ఫిట్నెస్ లేని స్కూల్ బస్సులకు ఎలా అనుమతిస్తున్నారు . ఇలాంటి సంఘటన జరిగినప్పుడు పాఠశాల యాజమాన్యాలపై ఆర్టీఏ అధికారులపై కేసు నమోదు చేయాలి ఈరోజు పిల్లలకు స్వల్ప గాయాలతో బయటపడ్డారు లేకపోతే ఏమైనా పెను ప్రమాదం జరిగి ఉంటే ఎవరిది బాధ్యత దీని ఈ ఘటనపై సంబంధిత అధికారులు స్పందించి పాఠశాల యాజమాన్యంపై ఆర్టీఏ అధికారులపై తప్పకుండా చర్యలు తీసుకోవాలి జరిగిన సంఘటన నా కళ్ళముందే జరిగింది నేను ఉల్లికిపడ్డ బస్సులో ఉన్న పిల్లలు ఎంత భయభ్రాంతులకు గురయ్యారు నా కళ్ళతో చూశాను కచ్చితంగా పాఠశాల యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి ఫిట్నెస్ లేని బస్సులను నడుపుతున్నారు ఆ కారణంగానే ఈరోజు బస్ బోల్తా పడింది.



# ఎస్సీ గురుకుల ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి

- టీజీఎస్‌డబ్ల్యూఆర్ ఈటీఎల్‌ఏ రాష్ట్ర అధ్యక్షులు ఆవుల సైదులు
- మంత్రి అడ్లూరి లక్ష్మణ్ ఓఎస్‌డికి వినతిపత్రం

కందుకూరు, మేజర్‌న్యూస్(జనవరి 28): తెలంగాణ రాష్ట్రం ప్రభుత్వం బడుగు బలహీనవర్గాల విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడానికి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని టీజీఎస్‌డబ్ల్యూఆర్ ఈటీఎల్‌ఏ రాష్ట్ర అధ్యక్షులు ఆవుల సైదులు కోరారు.ఎస్సీ అభివృద్ధి శాఖమంత్రి అడ్లూరి లక్ష్మణ్ ఓఎస్‌డీకి వినతిపత్రం అందించారు. ఈసందర్భంగా సెదులు మాట్లాడుతూ.. గురుకుల విద్యాలయాలలో ఉపాధ్యాయులు సమస్యలతో కొట్టుమిట్టాడుతున్నారనీ ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 4:30 గంటలకు వరకు అమలులో ఉన్న అశాస్త్రీయమైన నూతన జాతీయ విద్యావిధానాన్ని విరుద్ధంగా ఉన్న టైటేబుల్‌ను సవరించి ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 4:30 వరకు మార్చాలని ఉద్యోగ సంఘాలు ఎన్నో పత్రాలు సమర్పించిన స్పందనలేదని ఆవేదన వ్యక్తం చేశారు. దీనితో పాటు, ఉపాధ్యాయులు, విద్యార్థులకు ఎఫ్‌ఆర్‌ఎస్( ముఖ గుర్తింపు హాజరు) అమలు చేయాలంటూ అధికారులు డిసెంబర్ నెలలో ఉత్తర్వులు చేశారని గుర్తు చేశారు. దీని ద్వారా విద్యార్థులకు గంట సమయంతో పాటు మొదటి క్లాస్ అంతరాయం ఏర్పడుతుందన్నారు.ప్రతి రాత్రి బసకు 3 ఉపాధ్యాయులు విధుల్లో ఉండాలని ఉత్తర్వులు కావడం చర్చనీయంగా మారిందన్నారు. విరామం లేకుండా ఒక ఉపాధ్యాయుడు ఏకదాటిగా 30 గంటలకు పని చేయాల్సి వస్తుందని ఉద్యోగ సంఘాలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని ఆయన తెలిపారు. ఉపాధ్యాయులను మనషులుగా గుర్తించాలని విజ్ఞప్తి చేశారు. అరకొర వసతులతో విద్యార్థులకు పరిపడా మరుగుదొడ్లు కూడా లేని అద్దె భవనాలలో కొనసాగుతున్న గురుకుల పాఠశాలలో ముగ్గురు ఉపాధ్యాయులు బస చేయడం సాధ్యం కాదంటూ జారి చేసిన ఉత్తర్వును ఉపసం హరించుకోవాలని రాష్ట్రం వ్యాప్తంగా ఉపాధ్యాయులు తమ పాఠశాల ప్రధానోపాధ్యాయులకు వినతిపత్రాలు అందించి సంస్థ కార్యదర్శి పంపాలని సైదులు విజ్ఞప్తి చేశారు. గురుకుల పాఠశాల ఉపాధ్యాయులు తమగోడును వెల్లబోసుకుంటున్న సందర్భంగా సంస్థ కార్యదర్శి శ్రీ కృష్ణ ఆదిత్య జనవరి 9 న ఉపాధ్యాయ సంఘాలతో ఏర్పాటు చేసిన సమావేశంలో కొన్ని అంశాలు చర్చకు వచ్చాయన్నారు. మరోక సారి 12 న సమావేశం ఉండడంతో ఆఖరు నిమిషంలో వాయిదా పడిందన్నారు.అన్ని రకాల ఆర్థికేతర సమస్యలను పరిష్కరించాలని ఆయన కోరారు.




## మైసిగండి ఆలయహుండీకి రూ. 11,03,556ల ఆదాయం



కడ్తాల్, మేజర్‌న్యూస్ (జనవరి 28): కడ్తాల్ మండలం మైసిగండి మైసమ్మ దేవాలయ హుండీ లెక్కింపు కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఆలయ ఫౌండర్‌ట్రస్టీ రామావత్ లక్ష్మిసిరోళీ, కార్యనిర్వాహణాధికారిణి స్నేహలతల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి దేవాదాయ ధర్మాదాయశాఖ రంగారెడ్డి జిల్లా తూర్పు విభాగ ఇన్‌స్పెక్టర్ ప్రణిత్ హాజరై హుండీ లెక్కింపును పర్యవేక్షించారు. ఈ సందర్భంగా గడిచిన 59 రోజులకుగాను భక్తుల నుండి అమ్మవారి హుండీకి 11లక్షల మూడువేల ఐదువందల యాబది ఆరు రూపాయల ఆదాయం సమకూరినట్లు ఆలయ ఫౌండర్‌ట్రస్టీ, కార్యనిర్వాహణాధికారిణిలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ జఠావత్ ప్రేమజవహర్‌లాల్ నాయక్, ఆలయ నిర్వాహకులు ఆర్.పి భాస్కర్, అరుణ్, ఉప ప్రధాన అర్చకులు మాధారం యాదగిరిగౌడ్, అర్చక ఉద్యోగులు బి. చంద్రయ్య, పాలకూర్ల కృష్ణ, జి. రాములు, శ్రీనివాసులు, పత్యానాయక్, హర్షవర్ధన్, వెంకటేష్, బీబిచారి, శ్రీను, అన్నపూర్ణ సేవా ట్రస్ట్, కెనరా బ్యాంకు, పోలీసు సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

## స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్‌ని కలిసిన వెంకట్‌రెడ్డిపల్లి గ్రామ సర్పంచ్

ఫరూఖ్‌నగర్,మేజర్‌న్యూస్(జనవరి 28):తెలంగాన శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్‌ని వెంకట్‌రెడ్డిపల్లి గ్రామ సర్పంచ్ రమేష్‌నాయక్ బుధవారం ప్రత్యేకంగా కలుసుకున్నారు. వికారబాద్‌లోని ఆయన నివాసంలో సర్పంచ్ రమేష్‌నాయక్ తన అనుచరులతో కలిసి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సంధర్భంగా స్పీక ర్ ఎంతో ఆప్యాయతను చూపించారని సంతోషం వ్యక్తం చేశారు. గ్రామ అభివృద్ధిలో ఆదర్శంగా నిలవాలని, అన్ని రంగాల్లో గ్రామాన్ని అభివృద్ధి చేయాలని, ప్రజా సేవలో ప్రజల మన్ననలు పొందాలని సూచించినట్లు తెలిపారు. అనంతరం స్పీకర్‌ను శాలువాలతో సత్కరించి గిరిజన ఆరాధ్య దైవం సేవాలాల్ మహరాజ్ చిత్రపటాన్ని అందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ నవీన్‌కుమార్‌రెడ్డి, వార్డు సభ్యులు లింగం, గ్రామస్థులు సత్యం, రాజు, వీఏఓ సురేస్‌చారీ తదితరులు పాల్గొన్నారు.

## పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం సర్పంచ్ సోనీ నరసింహ





ఊరుకొండ మేజర్ న్యూస్ (జనవరి 28) పౌష్టిక ఆహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని గ్రామ సర్పంచ్ సోనీ నరసింహ అన్నారు. బుధవారం మండలంలోని జగబోయినపల్లి గ్రామంలోని అంగన్వాడి కేంద్రంలో గర్భిణీలకు ఆహ్వానం కార్యక్రమంలో భాగంగా సామూహిక శ్రీమంతాల కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా సూపర్వైజర్ రషీద అంగన్వాడీ టీచర్ సంతోషాలు గర్భిణీలకు శ్రీమంతాలు నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రంలో అందించే పౌష్టికాహారంతో గర్భిణీలు బాలింతలు చిన్నారులకు సంపూర్ణ పోషకాహారం అందుతుందని చెప్పారు. అంగన్వాడి కేంద్రాల ద్వారా అందించే పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకొని తమ ఆరోగ్యాలను పరిరక్షించుకోవాలని కోరారు. గర్భిణీలు ప్రసవించిన అనంతరం బిడ్డకు తల్లిపాలు తాగించడంతో జీవితానికి సరిపడా ఆరోగ్యాన్ని అందించిన వారమవుతమనీ వారు సూచించారు. గర్భిణీలు, బాలింతలు ఆకుకూరలు పండ్లు పప్పు పాలు ఎక్కువగా తీసుకోవాలని సూచించారు. ప్రస్తుత సమాజంలోని మనుషులు పోషకాహారం తీసుకుంటేనే సంపూర్ణ ఆరోగ్యంతో ఉంటారు, పట్టణాల్లో, పల్లెలో అని తేడా లేకుండా అవగాహన లోపంతో మధుమేహం, రక్తపోటు, గుండె జబ్బు లాంటి అనారోగ్యాలకు గురవుతున్నారని వారు పేర్కొన్నారు. మనం తీసుకుని ఆహారంలో ప్రోటీన్లు, విటమిన్లు, మినరల్స్ తో కూడిన పరిపూర్ణ ఆహారంతో రోగాలు దూరం అవుతాయని కూరగాయలు, పండ్లు, పప్పు దినుసులు, గింజలు ,విత్తనాలు, పల్లీలు, శనగలు, ఉలువలు, జీడిపప్పు, బాదం పోషకాహారం తోనే సంపూర్ణ ఆరోగ్యమని వారు వివరించారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ శ్యాంసుందర్ గౌడ్ వార్డు సభ్యురాలు భవాని, ఉపాధ్యాయుడు రవి, గర్భిణీ లు, బాలింతలు తదితరులు పాల్గొన్నారు.

# తాండూరులోని 23వ వార్డులో దూసుక పోతున్న గులాబీ నేతలు

- గతంలో రెండు సార్లు కౌన్సిలర్ గా పనిచేసి ముచ్చటగా మూడోసారి రంగంలో దిగిన గడ్డలి పర్మిళ రవీందర్
- వార్డు ప్రజల అండ-దండతో ముందుకు సాగుతున్న గడ్డలి ఫ్యామిలీ



23వ వార్డుకు పోటీలో ఉన్న పర్మిళ

**తాండూరు,మేజర్ న్యూస్ (జనవరి 28):** తాండూరు పట్టణంలోని 23వ వార్డుకు బీఆర్ఎస్ పార్టీ నుండి కౌన్సిలర్ గా పోటీలో ఉన్న ఆ వార్డు మాజీ కౌన్సిలర్ శ్రీమతి గడ్డలి పర్మిళ రవీందర్ లు తమ పార్టీ శ్రేణులు, తదితరులతో కలిసి ప్రచారంలో దూసుకపోతున్నారు.ఇటీవలనే కాంగ్రెస్ పార్టీకి గూడ్ బై చెప్పి తన అనుచరులతో పెద్ద సంఖ్యలో మాజీ తాజా ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు.అప్పటి నుండే ఇక వార్డులో ప్రతి ఇంటికి తిరుగుతూ ప్రచారాన్ని ధూమ్ ధామ్ గా సాగిస్తున్నారు.ఇప్పుడు పోటీలో ఉన్న పర్మిళ గతంలో కూడా రెండు సార్లు ఆ వార్డుకు కౌన్సిలర్ గా పనిచేశారు.ఆమె కౌన్సిలర్ గా చేసినప్పుడు ఆ వార్డుల్లో ఎన్నో సీసీ రోడ్లు,డ్రైన్స్,తదితర అభివృద్ధి పనులు సాధించి, ప్రజలకు ప్రతి నిత్యం అందుబాటులో ఉంటూ వారివారి సమస్యలు పరిష్కారం చేసే వారు.దీంతో ఆమెకు ప్రజల్లో మంచి పట్టు,బలం ఉంది.మాజీ కౌన్సిలర్ శ్రీమతి పర్మిళ రవీందర్ మరో సరి ముచ్చటగా మూడో సరి పోటీకి దిగారు.అక్కడి వార్డు ప్రజలు కూడా ఆమెను బాగా ఆదరిస్తున్నారు.గడ్డలి ఫ్యామిలీకి తగ్గట్లుగా గులాబీ పార్టీ శ్రేణులు కూడా ఎంతో ఉత్సవంతో ప్రచారంలో దూసుకపోతున్నారు.మాజీ కౌన్సిలర్ పర్మిళకు దిటుగా నిలిచేందుకు ఇతర పార్టీలు కూడా వెనుకంజ వేస్తున్నారు.ఈ సందర్భంగా పర్మిళ మాట్లాడుతూ..... తమ వార్డును అన్ని రంగాలలో అభివృద్ధి చేయడమే తన ధ్యేయం అని,గతంలో వార్డులో ఎంతో అభివృద్ధిని సాధించాను అని ఆమె పేర్కొన్నారు.ప్రజల ఆశీర్వాదం తనకు ఉన్నదని పేర్కొన్నారు.

# తాండూరులోని 20వ వార్డు నుండి నామినేషన్ వేసిన జ్యోతి బిర్కట్

- కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా నామినేషన్
- ప్రజల అండతో విజయం సాధిస్తా
- జ్యోతి బిర్కట్ వెల్లడి




నామినేషన్ వేస్తున్న జ్యోతి

**తాండూరు, మేజర్ న్యూస్ (జనవరి 28):** తాండూరు పట్టణంలోని 20వ వార్డు నుండి కౌన్సిలర్ అభ్యర్థి గా కాంగ్రెస్ పార్టీ తరపున నుండి పోటీ చేస్తున్న జ్యోతి బిర్కట్ బుధవారం నాడు మున్సిపల్ కార్యాలయం తమ నామినేషన్ ను వేశారు.కాంగ్రెస్ పార్టీ నేతలు తదితరులతో కలిసి ఆమె మొదటి రోజు నామినేషన్ వేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.... తమ వార్డు ప్రజల మద్దతు తమకు ఉన్నదని, వారి అండ సహకారంతో విజయం సాధిస్తా అని అన్నారు.తమ వార్డు అభివృద్దే తమకు ముఖ్యం అని అన్నారు.తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి, ఆయన సోదరుడైన బుయ్యని శ్రీనివాస్ రెడ్డి అండతో రంగంలోకి దిగాను అని జ్యోతి బిర్కట్ పేర్కొన్నారు. తమ కుటంబానికి రాజకీయ అనుభవం ఉన్నదని అన్నారు.ఈ కార్యక్రమం లో సీనియర్ కాంగ్రెస్ పార్టీ నేత బిర్కట్ రఘు, తదితరులు ఉన్నారు.

# చదువు అనేది ఆయుధం లాంటిదని గుర్తించి విద్యార్థులకు విద్యాబోధన చేయాలి

- జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్





**ధారూర్,మేజర్న్యూస్(జనవరి 28):** చదువు అనేది ఆయుధం లాంటిదని గుర్తించి విద్యార్థులకు విద్యాబోధన చేయాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ సూచించారు.బుధవారం దారూర్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న కాంప్లెక్స్ సమావేశానికి కలెక్టర్ ఆకస్మికంగా వెళ్లి సందర్శించారు. కాంప్లెక్స్ సమావేశంలో పాఠశాలల్లో విద్యా బోధనపై ఉపాధ్యాయులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ... విద్య ద్వారా మాత్రమే సామాజిక మార్పు వస్తుందన్నారు. ఉపాధ్యాయులు విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకొని జవాబు దారితనంతో పనిచేయాలని కలెక్టర్ సూచించారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్, ఏపీజే అబ్దుల్ కలాం లాంటి మహనీయుల స్ఫూర్తిని విద్యార్థుల్లో కల్పించి విద్య యొక్క ఆవశ్యకత తెలియజేయాలని కలెక్టర్ తెలిపారు. విద్యార్థులు ఆంగ్ల భాష పైన పట్టు సాధించేందుకు సరళంగా అర్థమయ్యే విధంగా విద్యా బోధన చేయాలని కలెక్టర్ తెలిపారు. విద్యార్థుల్లో భయాన్ని తొలగించి గట్టి నమ్మకాన్ని కలిగించే విధంగా ఉపాధ్యాయులు విద్యార్థులను తీర్చిదిద్దే విధంగా కృషి చేయాలని కలెక్టర్ తెలిపారు. విద్యార్థులు చదవడం రాయడమే కాకుండా ఇంగ్లీష్ పదాలను అర్థం చేసుకునే విధంగా తర్ఫీదు ఇవ్వాలని కలెక్టర్ సూచించారు. ప్రధానోపాధ్యాయులు పాఠశాలల్లో కుటుంబ పెద్దగా వ్యవహరిస్తూ ఉపాధ్యాయులందరినీ సమన్వయంతో నడిపిస్తూ ముందుకు సాగాలని కలెక్టర్ పేర్కొన్నారు.పాఠశాలల్లో పారిశుద్ధ్యంకు ప్రాధాన్యత కల్పిస్తూ విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలిగించకుండా సౌకర్యవంతంగా ఉండేలా తగు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. పాఠశాలల్లో మౌలిక వసతులతో పాటు ఇంకా మిగిలిపోయిన మరమ్మత్తు పనులు పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుందామని కలెక్టర్ తెలిపారు. పాఠశాలలకు వేయించే పెయింటింగ్ దీర్ఘకాలం ఉండే విధంగా నాణ్యవంతంగా చేపట్టాలని కలెక్టర్ సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యా శాఖ అధికారి రేణుకా దేవి, మండల విద్యాధికారి శ్రీనివాస్ రెడ్డిలు పాల్గొన్నారు.

# పాత తాండూరులోని 18వ వార్డులో ధూమ్ ధామ్‌గా ప్రచారం

- ప్రచారంలో దూసుకపోతున్న కాంగ్రెస్ పార్టీ శ్రేణులు
- కౌన్సిలర్ అభ్యర్థి గౌరీ రాములును ఆదరిస్తున్న వార్డు ప్రజలు
- పార్టీ పెద్దలు బుయ్యని బ్రదర్స్ ఆశీర్వాదంతో ముందుకు సాగుతున్న రాములు







కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రాములు

ప్రజలను కలిసిన దృశ్యం.

**తాండూరు, మేజర్ న్యూస్(జనవరి 28):** తాండూరు మున్సిపల్ పరిధిలోని పాత తాండూరులో గల 18వ వార్డు (గడి)లో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఎన్నికల ప్రచారాన్ని ధూమ్ ధామ్ గా సాగిస్తున్నారు.కాంగ్రెస్ పార్టీ నుండి ఆ వార్డు కౌన్సిలర్ అభ్యర్థిగా గౌరీ రాములు పోటీ చేస్తున్న విషయం తెలిసిందే.ఆ వార్డుకు చెందిన పార్టీ నేతలు,ప్రజల కోరిక మేరకు రాములు రంగంలో దిగారు.ముఖ్యంగా తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి తో పాటు ఆర్బీఓఎల్ ఫ్యాక్టరీ అధినేత మరియు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత ఐన బుయ్యని శ్రీనివాస్ రెడ్డి సహకారం,అండ వారి ఆదేశాలమేరకు రంగంలో దిగి ప్రచారాన్ని సాగిస్తున్నారు.మున్సిపల్ నామినేషన్స్ పర్వం బుధవారం నుండి మొదలు కావడంతో మరింత ముందుకు వెళ్ళితూ ప్రచారాన్ని సాగిస్తున్నారు.చిన్న నాటి నుండి ఎంతో కస్టపడి,కష్ట జీవిగా పేరుపొంది రియాలేస్టేట్ రంగంలో అడుగు పెట్టి అందరికీ చేదోడువాదో డుగా ఉంటూ ప్రజల్లో మంచి పేరు సంపాదించుకున్నారు.తాండూరు టౌన్ తోపాటు ఈ ప్రాంతంలో గౌరీ రాములు అంటే అందరూ గుర్తు పడుతారు.కౌన్సిలర్ అభ్యర్థిగా రంగంలోకి దిగగానే నాలుగు రోజుల క్రితం అవసరం ఉన్న చోట ఎమ్మెల్యే సహకారంతో మంచి నీటి బోర్లు వేయించారు. ఈ సందర్భంగా రాములు మాట్లాడుతూ 18వ వార్డు అభివృద్ధి కోసం కృషి చేసి అభివృద్ధినీ సాధిస్తా అని పేర్కొన్నారు.ఈ వార్డులో అన్నీ రంగాలలో అభివృద్ధినీ సాధించి పార్టీ శ్రేణుల ప్రజల మన్నలను పొందూతా అని గౌరీ రాములు పేర్కొన్నారు.

# తాండూరు మున్సిపల్ ఎన్నికల్లో తమ సత్త చూపనున్న పట్లోళ్ల ఫ్యామిలీ

- బీఆర్ఎస్ పార్టీ నుండి చెర్మన్ అభ్యర్థిగా ఉన్న నర్సిములు నామినేషన్ వేశారు
- గత 20ఏళ్లుగా కౌన్సిలర్స్,వైస్ చెర్మన్‌గా అనుభవం ఉన్న పట్లోళ్ల ఫ్యామిలీ
- తనదైన శైలిలో ముందుకు సాగుతున్న పట్లోళ్ల ఫ్యామిలీ
- తాజా మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి అండతో దూసుకపోతున్న నర్సిములు





బీఆర్ఎస్ నేత పట్లోళ్ల నర్సింలు

పట్లోళ్ల దీపా నర్సింలు

**తాండూరు,మేజర్ న్యూస్(జనవరి 28):** తాండూరు మున్సిపల్ ఎన్నికల్లో సాయిపూర్ కు చెందిన పట్లోళ్ల నర్సిములు ఫ్యామిలీ తమ సత్తను ఈ ఎన్నికల్లో చూపనున్నారు.తాండూరు మున్సిపల్ చెర్మన్ గా బీఆర్ఎస్ పార్టీ నుండి రంగంలో ఉన్న నర్సిములు బుధవారం నాడు నామినేషన్స్ మొదటి రోజైన మొదటి నామినేషన్ ను వేశారు.ఆ పార్టీకి చెందిన సీనియర్ నేతలు కుటుంబ సభ్యులు,పార్టీ శ్రేణులు, తదితరులతో కలిసి వచ్చి సాయిపూర్ లోని 10వ వార్డునుండి నామినేషన్ వేశారు.పట్లోళ్ల ఫ్యామిలీకి గత ఇరవై ఏళ్ల నుండి పదవుల్లో రాజకీయ అనుభవం ఉంది గతంలో నర్సిములు మున్సిపల్ కౌన్సిలర్ గా జిల్లా ప్రణాళిక సభ్యులు గా పనిచేసారు.ఆయన సతీమణి సావిత్రమ్మ కూడా కౌన్సిలర్ గా చేశారు .తాజా మాజీ కౌన్సిల్ లో నర్సిములు మరో సతీమణి శ్రీమతి దీప నర్సిములు కూడా మున్సిపల్ వైస్ చెర్మన్ గా చేశారు.ఆమె హయాంలో సాయిపూర్ ప్రాంతం తోపాటు మిగితా ప్రాంతాల్లో ఎక్కడ చూసిన సీసీ రోడ్లు,సైడ్ డ్రైన్స్ నిర్మించారు రాజకీయ అనుభవం తో పట్లోళ్ల ఫ్యామిలీ రెండు వార్డుల నుండి పోటీ పడుతున్నారు.నర్సిములు 10వ వార్డు నుండి రంగంలో దిగి నామినేషన్ వేశారు ఆయన సతీమణి కూడా దీప నర్సిములు 9వ వార్డు నుండి సిద్ధంగా ఉన్నారు.పట్లోళ్ల ఫ్యామిలీకి మంచి పేరు కలిగి ఉన్నది ఆర్థికంగా కూడా బలంగా ఉండడంతో అందరి చూపు పట్లోళ్ల ఫ్యామిలీ పై ఉంది.తాండూరు ప్రాంతం రాజకీయాలను శాశించే శ్యక్తి ఉన్న ఒక్క బడా నేత నర్సిములుకు పూర్తిగా అండ ఉండడంతో మరింత బలం చేకూరింది అని చెప్పవచ్చు.



## నామినేషన్ ప్రక్రియను
# సమర్థవంతంగా నిర్వహించాలి

**▶▶ వికారాబాద్ మున్సిపల్‌లో నామినేషన్ కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్**

వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్‌న్యూస్(జనవరి 28):నామినేషన్ ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అధికారులకు సూచించారు.బుధవారం వికారాబాద్ మున్సిపల్ కార్యాలయంలో నామినేషన్ ప్రక్రియ ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా విచ్చేసి తనిఖీ చేశారు. నామినేషన్ల ప్రక్రియను ఎలాంటి లోటుపాట్లు జరగకుండా చూడాలని అధికారులకు సూచించారు. నామినేషన్లు స్వీకరించే సమయంలో అభ్యర్థులు ఏఏ ధ్రువీకరణ పత్రాలు జత చేయాలో స్పష్టంగా తెలియజేయాలని కలెక్టర్ తెలిపారు. ఏమైనా సందేహాలు ఉంటే స్వంత నిర్ణయాలు తీసుకోకుండా పై అధికారులను సంప్రదించి సందేహాలను నివృత్తి చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ విక్రమ్ సింహారెడ్డి, రిటర్నింగ్, అసిస్టెంట్, వార్డు అధికారులు, ఉన్నారు.



# ఈనెల 30న మొగిలిగిద్దకు డిప్యూటీ సీఎం భట్టి రాక..

**▶▶ అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్ నిర్మాణానికి శంకుస్థాపన చేయనున్న బట్టి ▶▶ ఏర్పాట్లను పరిశీలించిన అదనపు కలెక్టర్, ఆర్డీఓ, ఏసీపీ, ఎంపిడీఓ తదితరులు**



ఫరూఖ్‌నగర్,మేజర్‌న్యూస్( జనవరి 28): ఈనెల 30న మొగిలిగిద్దకి డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క రానున్నారు. చారిత్రాత్మక మొగిలిగిద్ద ఉన్నత పాఠశాల 150వ సంవత్సర వార్షికోత్సవం సంధర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పాఠశాల అభివృద్ధికి, గ్రామ అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఇచ్చిన హామీలను నేరవేరుస్తూ నిధులు కేటాయించడంతో పాటు గ్రామంలో అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. దీంతో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల పనుల ప్రారంభోత్సవానికి ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క రానున్నట్లు అధికారులు తెలిపారు. బుధవారం ఉప ముఖ్యమంత్రి రాక కోసం అధికారులు ఏర్పాట్లను పరిశీలించారు. జిల్లా అదనపు కలెక్టర్ చంద్రారెడ్డి, ఏసీపీ లక్ష్మీనారాయణ, ఆర్డీఓ సరిత, ఎంపిడిఓ బస్సిలాల్, ఎంఈఓ మనోహర్, తహాశీల్దార్ నాగయ్య, గ్రామ సర్పంచ్ కృష్ణ తదిదరులు స్థల పరిశీలన చేశారు. మంత్రి రాక సంధర్భంగా నిర్వహిస్తున్న శుకుస్థాపన, సభా స్థలి తదితర ఏర్పాట్ల గూర్చి స్తానిక అధికారులతో కలెక్టర్ చర్చించారు.అదేవిధంగా మంత్రి పర్యట సంధర్భంగా ఏర్పాట్లు పకడ్బంధీగా చేపట్టాలని, ఉప ముఖ్యమంత్రి పర్యటనలో అధికారుల నిర్లక్ష్యాన్ని సహించేది లేదని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ శ్రీశైలం, నాయకులు గుట్టరాజు తదితరులు పాల్గొన్నారు.

# కన్న తల్లిదండ్రులను హతమార్చిన కూతురు

**▶▶ ప్రేమ వివాహానికి అడ్డు వస్తున్నారని మత్తు ఇంజక్షన్ ఇచ్చి హత్య ▶▶ బంట్వారం మండలం యాచారం గ్రామంలో ఘటన ▶▶ వివరాలు వెల్లడించిన డిఎస్పీ శ్రీనివాస్ రెడ్డి**





వికారాబాద్, మేజర్ న్యూస్ (జనవరి 28)ః ఇన్స్టాగ్రామ్ లో పరిచయమైన ప్రియుడి కోసం కన్న తల్లిదండ్రులని ఓ యువతి హత్య చేసిన సంఘటన వికారాబాద్ జిల్లా, బంట్వారం మండల పరిధిలో చోటుచేసుకుంది. గత శనివారం 24వ తారీఖు రాత్రి జరిగిన ఈ ఘటన పట్ల ఆదివారం అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసుకున్న బంట్వారం పోలీసులు, మూడు రోజుల్లోనే కేసును చేదించారు. ఈ కేసు వివరాలను మీడియా ద్వారా బుధవారం డీఎస్పీ కార్యాలయంలో డిఎస్పి శ్రీనివాస్ రెడ్డి మీడియాకు వెల్లడించారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం... బంట్వారం మండలం, యాచారం గ్రామానికి చెందిన నక్కలి దశరథ (59) నక్కలి లక్ష్మి (52) భార్యాభర్తలు ఇద్దరిని వారి చిన్న కూతురు సురేఖ మత్తు ఇంజక్షన్ ఇచ్చి హతమార్చినట్లు తెలిపారు. సంగారెడ్డిలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రులో నర్సుగా పని చేస్తున్న సురేఖకు గత రెండు సంవత్సరాల నుండి ఇన్స్టాగ్రామ్‌లో పరిచయమైన ఓ యువకుడిని ప్రేమిస్తుంది. యువతి తల్లి దండ్రులతో ప్రేమించి వాడిని పెళ్లి చేసుకుంటానని తెలుపగా వారు కులాంతర వివాహం వద్దని తెలిపారు. పలుమార్లు తల్లిదండ్రులను తన వివాహం గురించి అడగగా వారు తమకు ఇష్టం లేదని తెలిపారు. దీంతో ఆ యువతి ఎలాగైన తల్లిదండ్రులను హత్య చేసి ప్రేమించి వాడినే వివాహం చేసుకోవాలని నిర్ణయించుకుంది. తను పని చేస్తున్న ఆసుపత్రి నుండి అట్రక్యూరియమ్ 2.5 ఎంఎల్‌లకు ఇంజక్షన్‌ను ఇంటికి తెచ్చి పెట్టుకుంది. ఈ నెల 24 నాడు మోమిన్‌పేట్‌లో రెండు సిరంజీలు తెచ్చి బ్యాగ్‌లో పెట్టుకుంది. అదే రోజు రాత్రి పడుకునే ముందు తన తల్లిదండ్రులతో కలిసి బోజనం చేసింది. బోజనం తర్వాత మళ్లీ తన తల్లిదండ్రులతో ప్రేమ వివాహం గురించి అడగగా తమ ఎట్టి పరిస్థితుల్లో ఒప్పుకోమని తేల్చి చెప్పారు. దీంతో వారిని ఇక బ్రతకనివ్వకూడదని రాత్రి సుమారు 10 గం.టల తర్వాత తన తల్లి నక్కలి లక్ష్మితో మాట్లాడుతూ నీకు ఒళ్లు నొప్పులు ఉన్నాయి కదా అమ్మా ఆసుపత్రి నుండి ఇంజక్షన్ తెచ్చాను అని మత్తు మందును మోతాదుకు మించి ఇచ్చి పడుకోబెట్టింది. అదే సమయంలో బయట మంటకాపుకుంటున్న తన తండ్రి నక్కిలి దశరథమ్‌ను ఇంట్లోకి పిలిచి నాన్న నీకు నడుము నొప్పి ఉంది కదా ఇంజక్షన్ తెచ్చాను అంటూ అతనికి కూడా మోతాదుకు మించి మత్తు మందు ఇచ్చి పడుకోబెట్టగా ఇద్దరు తల్లిదండ్రులు కొద్ది సేపటికే మరణిచారు. వీరి మరణం సహజ మరణంగా చిత్రీకరించేందుకు నిందుతురాలు తన అన్నకు ఫోన్ చేసి అమ్మ నాన్న మరణించారని తెలిపింది. దీంతో స్థానికులు పోలీస్‌లకు సమచారం ఇవ్వగా బంట్వారం ఎస్, ధారూర్‌సీఐలు సంఘటన స్థలానికి చేరుకొని వివరాలు సేకరించారు. ఇద్దరు ఒకే సారి మరణించడమే కాక వారి ఇంట్లో ఉన్న ఇంజక్షన్, మత్తుమందులు లభించడంతో నింధితురాలు సురేఖపై అనుమానంతో ఆమె విచారించారు. దీంతో తన తప్పును ఒప్పుకోవడంతో తనే మత్తు మందు ఇచ్చి తల్లిదండ్రులను హతమార్చినట్లు తెలిపారు. దీంతో మృతుల కొడుకు అశోక్ ఫిర్యాదు మేర కు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేసి నింధితురాలిని రిమాండ్‌కు పంపించడం జరిగిందని వికారాబాద్ డీఎస్పి శ్రీనివాస రెడ్డి తెలిపారు.

# ఎలక్షన్ ఫిర్యాదులకు హెల్ప్‌డెస్క్

**★ మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో ప్రత్యేక కౌంటర్**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (జనవరి 28)ః అర్బన్ లోకల్ బాడీస్ ఎలక్షన్స్ 2026లో భాగంగా మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో ఎన్నికలకు సంబంధించిన ఫిర్యాదులు, వినతుల స్వీకరణ కోసం జిల్లా కలెక్టరేట్‌లో ప్రత్యేక హెల్ప్‌డెస్క్‌ను ఏర్పాటు చేసినట్లు అధికారులు బుధవారం తెలిపారు. ఎన్నికల సమయంలో నియమావళి ఉల్లంఘనలు, ఇతర సమస్యలు లేదా ఫిర్యాదులు ఉన్నట్లయితే ప్రజలు నేరుగా స్పందించేందుకు ఈ హెల్ప్‌డెస్క్‌ను వినియోగించుకోవాలని సూచించారు. ఇందుకోసం సంబంధిత హెల్ప్‌డెస్క్ నెంబర్ 9492409781ను సంప్రదించాలని పేర్కొన్నారు.ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎలక్షన్ హెల్ప్‌డెస్క్ నోడల్ ఆఫీసర్ ఎన్. పద్మజ తెలిపారు.

# ఆరోగ్య కేంద్రం అనారోగ్య కేంద్రంగా మారింది



మణికొండ , మేజర్ న్యూస్ (జనవరి 28)ః మణికొండలోని ఒకప్పుడు పేరుగాంచిన ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్రం ప్రస్తుతం దుమ్ము దూళితో ఆనారోగ్య కేంద్రంగా మారింది. మొత్తంగా దుమ్ము దూళితో విరాజిల్లుతూ కొంతమంది అసాంఘిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని బిఆర్‌ఎస్ నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అధికారులు ఇప్పటికైనా స్పందించి తగు చర్యలు తీసుకొవాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ స్థానిక అధ్యక్షులు సీతారాం దూళిపాళ, వర్కింగ్ ప్రసిడెంట్ కుంభగళ్ల ధన్‌రాజ్, ఉపాధ్యక్షులు అందె లక్ష్మణ్‌రావు, సోషల్ మీడియా అధ్యక్షుడు షేక్ ఆరిఫ్ మోహమ్మద్, కార్యదర్శి సుమనళిని, ఎస్.సి. విభాగం అధ్యక్షులు యాలల కిరణ్, నాయకులు రమేష్, తిరుపతి, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి 2025 కప్ క్రీడలను ప్రారంభించిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్



గండిపేట్ మేజర్ న్యూస్ (జనవరి28) బండ్లగూడ జాగిర్ సర్కిల్ పరిధిలోని సరస్వతి శిశు మందిర్ విద్యాపీఠంలో బుధవారం ముఖ్యమంత్రి 2025 క్రీడలను రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి ప్రకాష్ గౌడ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం గ్రామస్థాయి నుండి ప్రపంచ స్థాయి వరకు తెలంగాణ రాష్ట్ర క్రీడాకారులు ఎదిగేందుకు ఈ కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. యువత క్రీడల్లో రాణించి రాష్ట్రానికి దేశానికి కీర్తి ప్రతిష్టలు తీసుకురావాలని కోరారు. ఈ క్రీడలను తెలంగాణ క్రీడ ప్రాధికార సంస్థ మరియు రంగారెడ్డి జిల్లా క్రీడా ప్రాధికార సంస్థలు సంయుక్తంగా నిర్వహిస్తున్నాయని వెల్లడించారు.ఈ కార్యక్రమంలో గండిపేట్ మండల విద్యాధికారి, క్రీడాకారులు స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

## తాండూరు మున్సిపల్ పై "గులాబీ జెండాను" ఎగురా వేస్తాం

- మున్సిపల్‌లోని 36వార్డుల్లో అత్యధిక స్థానాలను కైవసం చేసుకుంటాం
- కాంగ్రెస్ పార్టీ నేతల దౌర్జన్యాలు, బుటకపు ఆటలు సాగనివ్వం
- పలువురు నేతల వెల్లడి
- మున్సిపల్ లో మొదటి రోజు మొదటి నామినేషన్ వేసిన 10వ వార్డు అభ్యర్థి పట్లోళ్ల నర్సిములు



నామినేషన్ వేస్తున్న నర్సిములు



నామినేషన్ వేయడానికి వస్తున్న పార్టీ శ్రేణులు

**తాండూరు, మేజర్ న్యూస్(జనవరి 28):** తాండూరు మున్సిపల్ పై "గులాబీ జెండాను" ఎగురా వేస్తాం అని బీఆర్ఎస్ పార్టీకి చెందిన పలువురు సీనియర్ నేతలు పేర్కొన్నారు.తాండూరు మున్సిపల్ పరిధిలోని సాయిపూర్ లో గల 10వ వార్డు నుండి బీఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థిగా సాయిపూర్ కు చెందిన ఆ పార్టీ సీనియర్ నేత, మరియు చెర్మన్ అభ్యర్థిగా పోటీలో ఉన్న పట్లోళ్ల నర్సిములు బుధవారం నాడు పార్టీ నేతలు,తదితరులతో కలిసి మొదటి రోజు మొదటి నామినేషన్ వేశారు.అన్నీ వివరాలతో కూడిన పత్రాన్ని అధికారులకు అందజేశారు.నామినేషన్ వేసిన తర్వాత మీడియా పాయింట్‌లో నేతలు మాట్లాడారు.కాంగ్రెస్ పార్టీ నేతల దౌర్జన్యాలు, బుటకపు ఆటలు సాగనివ్వం అని పేర్కొన్నారు.తాండూరు మున్సిపల్ లోనీ 36వార్డుల్లో అత్యధిక స్థానాలను బీఆర్ఎస్ పార్టీ అభ్యర్తులను గెలుపుంచుకొని మున్సిపల్ పై గులాబీ జెండాను ఎగురా వేస్తాం అని అన్నారు.కాంగ్రెస్ పార్టీ వాళ్లకు పోలీసులు అండగా ఉంటున్నారు అని విమర్శలు చేశారు.కాంగ్రెస్ పార్టీ నేతల అక్రమ ఆటలు ఇక సాగనివ్వం అని పేర్కొన్నారు.ప్రతి ఒక్కరికి బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుంది అని పేర్కొన్నారు.ఈ సమావేశంలో బీ ఆర్ఎస్ పార్టీ తరపున మున్సిపల్ చెర్మన్ అభ్యర్థి గా ఉన్న పట్లోళ్ల నర్సిములు,మున్సిపల్ మాజీ వైస్ చైర్ పర్సన్ మరియు నర్సింహులు సతీమణి ఐన దీప నర్సింహులు,ఆ పార్టీ సీనియర్ నేతలు విట్టల్ రెడ్డి,శ్రీశైల్ రెడ్డి,రాజు గౌడ్,వెంకట్ రెడ్డి,వరాల శ్రీనివాస్ రెడ్డి,రమేష్, శ్రీనివాస్ చారి,వీర రెడ్డి,మాజీ కౌన్సిలర్ మరియు నర్సిములు సతీమణి ఐన సావిత్రమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## 2వ ఆర్డినరి మున్సిపల్ ఎన్నికల జనరల్ అబ్జర్వర్ రవికి స్వాగతం పలికిన కలెక్టర్ ప్రతీక్ జైన్



**వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్‌న్యూస్(జనవరి 28):** 2వ ఆర్డినరి మునిసిపల్ ఎన్నికల జనరల్ అబ్జర్వర్ జి.రవికి వికారాబాద్ జిల్లా కు విచ్చేసిన సందర్భంలో జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ మొక్క అందజేసి స్వాగతం పలికారు.

# అదుపుతప్పి పిల్లర్‌ను ఢీకొన్న కారు

- మేడిపల్లి వరంగల్ హైవే పై ఘోర రోడ్డు ప్రమాదం
- మితిమీరిన వేగమే ప్రమాదానికి కారణం
- ఇద్దరు ఇంజనీరింగ్ విద్యార్థులు అక్కడికక్కడే మృతి, మరో ఇద్దరికీ తీవ్ర గాయాలు
- మిత్రుని ఇంటివద్ద జరిగిన ఫంక్షన్ వెళ్ళివస్తుండగా ఘటన








నిఖిల్(ఫైల్‌పోటో)



సాయి వరుణ్(ఫైల్ పోటో)

**మేడిపల్లి, మేజర్ న్యూస్ (జనవరి 28):** అర్ధరాత్రి అతి వేగంగా ప్రయాణిస్తున్న కారు జాతీయరహదారిపై అదుపుతప్పి పిల్లర్ను ఢీ కొట్టిన దుర్ఘటనలో ఇద్దరు విద్యార్థులు అక్కడిక్కడే మృతి చెందగా మరో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉంది. ఈ సంఘటన మేడిపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో చోట చేసుకుంది. పోలీసులు కథవం... ప్రకారం.....వనపర్తి జిల్లాకు చెందిన వికిత్ (23) గీతం యూనివర్సిటీలో బీటెక్ ఫైనల్ ఇయర్ చదువుతున్నాడు, సాయివరుణ్ (23) ఓయూ డిగ్రీ కళాశాలలో చదువుతూ సద్భావన టౌన్షిప్లో ఉంటున్నాడు. వెంకట్ సీఎంఆర్ కాలేజీలో బీటెక్ చదువుతున్నాడు, రాకేష్ సీఎంఆర్ కళాశాలలో డ్రాపౌట్ విద్యార్థి, అభినన్, యశ్వంత్రెడ్డి, సాత్విక్, హర్షవర్ధన్ వీరంత అనురాగ్, సిద్ధార్థలు వివిధ కళాశాలలో ఇంజనీరింగ్ చదువుతున్నారు. 8 మంది విద్యార్థులు వనపర్తి పట్టణానికి చెందిన వారే కాక ఒకే పాఠశాలలో విద్యనభ్యసించారు. అయితే వీరందరూ మౌలాలిలోని స్నేహితుడు అమెరికా నుంచి వచ్చిన స్నేహితుడుని.. కలవాడానికి అందరూ మంగళవారం సాయంత్రం కలిసి వెళ్లారు తిరిగి రాత్రి సమయంలో మహేంద్రా ఎక్స్ యూవీ 700 కారులో పోచారంలో ఉంటున్న స్నేహితుడిని దింపడానికి బోడుప్పల్ వైపు నుంచి పోచారం వైపు వెళ్తుండగా సుమారు రాత్రి 2 గంటల సమయంలో వరంగల్ జాతీయ రహదారి మేడిపల్లి వద్దకు రాగానే ముందుగా వేళ్తున్న రెండు బైక్ లను తప్పించడానికి సైడ్ తీసుకుంటండగా అతివేగంతో ఉన్న కారు అదుపుతప్పి ఉప్పల్ నారపల్లి ఎలివేటెడ్ ఫ్లైఓవర్ పిల్లర్ నెంబర్ 97ను డీ కొట్టింది. కారు. నుజ్జునుజ్జైంది. ఈ ప్రమాదంలో కారు నడుపుతున్న వికిల్ తో పాటు సాయిచరణ్ ఇద్దరు విద్యార్థులు అక్కడిక్కడే మృతి చెందారు. కారులో ప్రయాణిస్తున్న వెంకట్, రాకేష్లకు తీవ్రగాయాలు కాగా, అభినన్, యశ్వంత్ రెడ్డి స్వల్పగాయాలయ్యాయి మరో ఇద్దరు విద్యార్థులు సాత్యక్, హర్షవర్ధన్ సురక్షితంగా! బయట పడ్డారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని పరిశీలించి క్షతగాత్రులను, చికిత్సకోసం ప్రవేటు దవాఖానాలకు తరలించారు. మృత దేహాలను పోస్టుమార్టం నిమిత్తం గాంధీ. దవాఖానాకు తరలించారు. మృతుల కుటుంబసభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. మితిమీరిన వేగమే ఈ ప్రమాణానికి కారణమని స్థానికులు పేర్కొంటున్నారు.

# ఉచిత మెగా వైద్య శిబిరానికి ప్రజల విశేష స్పందన

- ఉచిత కంటి వైద్య శిబిరంలో 85 మందికి పరీక్షలు
- 25 మందికి మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్ తీసుకువెళ్లిన ఆసుపత్రి సిబ్బంది
- మమతా ఆస్పత్రి సిబ్బందికి దేవనూర్ సర్పంచ్ రేణుక కిషన్ రావు ప్రత్యేక అభినందనలు
- ఈ అవకాశని ప్రజలు స్వదినియోగం చేసుకోవాలి
- బిఆర్ఎస్ యువ నాయకులు కిరణ్








**యాలాల్ ,మేజర్ న్యూస్(జనవరి 28):** మండల పరిధిలోని దేవనూరు గ్రామంలో హైదరాబాదు మమతా హాస్పిటల్ ఆధ్వర్యంలో దేవనూర్ గ్రామంలో సర్పంచ్ రేణుకా కిషన్ రావు ఉచిత వైద్య శిబిరం ప్రారంభించారు.ప్రజలకు ఉచితంగా వైద్య సేవలు అందించడం అభినందనీయమని ఈ శిబిరంలో స్థానికులు,వృద్ధులు ఆరోగ్య పరీక్షలు,మొకాళ్ళ,కంటి పరీక్షలు కనీస చికిత్సలు ఉచితంగా అందించినట్లు పేషెంట్ కుటుంబ సభ్యులు అభినందించారు.ఈ వైద్య శిబిరంలో పెద్ద సంఖ్యలో ప్రజలు వచ్చినారు,వైద్యులు,నర్స్‌లు సిబ్బంది వారు ఆశించిన విధంగా సహాయం అందించారు ముఖ్యంగా కంటి పరీక్షలు హైదరాబాద్ ఆస్పత్రికి వారి వాహనం 25 మంది చికిత్సలకు తీసుకు వెళుతున్నారు ఎక్కువ మంది ప్రజలు రాగా,వారి ఆరోగ్య సంబంధ అనుమానాలు ఫలప్రదంగా పరిష్కరించబడ్డాయి వివిధ కుటుంబాల నాయకులు మాట్లాడుతూ ..ఉచిత వైద్య సేవలు అభినందనీయం.ఈ సేవ అందించిన ఆసుపత్రి సిబ్బందికి ధన్యవాదాలు.ప్రజల స్పందనలో స్పష్టంగా కనిపించినది ఈ శిబిరం ఆరోగ్య అవగాహనను పెంచి, అవసరమైన వైద్య సేవలను అందించబడిందని అనేక మంది అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బొడ్కా మల్లేశం,మాజీ ఎంపీటీసీ గోపాల్,మెట్లి కృష్ణ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# తాండూరు మున్సిపల్‌లో మొదటి రోజు 11నామినేషన్‌లు

- 11వార్డుల నుండి ఒక్కొక్క నామినేషన్ వేశారు



**తాండూరు, మేజర్ న్యూస్ (జనవరి 28):** తాండూరు మున్సిపల్ లో మొదటి రోజు ఐన బుధవారం నాడు వివిధ పార్టీలకు చెందిన పలువురు అభ్యర్థులు పదకొండు నామినేషన్ లు వేశారు. టౌన్ లోని కొత్త మున్సిపల్ కార్యాలయం కు చేరుకొని తమ తమ నామినేషన్ లు వేశారు. ఇందులో 1,8,10,14, 15,16, 20,23,24,28,30,వార్డుల నుండి కాంగ్రెస్, బీ ఆర్ ఎస్, బీజేపీ, పార్టీ ల నుండి ఒక్కొక్క అభ్యర్థి నామినేషన్ లు వేశారు నామినేషన్ ల ప్రక్రియ ప్రశాంతంగా సాగినట్లు అధికారులు పేర్కొన్నారు.

# మొదటిరోజు చేవెళ్ల మున్సిపల్‌కు 10నామినేషన్లు



చేవెళ్ల, మేజర్‌న్యూస్(జనవరి 28) ః మున్సిపల్ ఎన్నికల నామినేషన్ల పర్వం ప్రారంభం కావడంతో చేవెళ్ల మున్సిపాలిటీ పరిధిలోని 18వార్డులకు మొదటి రోజు 10నామినేషన్లు దాఖలాలయ్యాయి. కాంగ్రెస్ పార్టీ తరపున 7, బీజేపీ, సీపీఐ పార్టీల నుంచి ఒక్కొక్కటి చొప్పున అభ్యర్థులు నామినేషన్లు వేశారు. మల్కాపూర్ 4వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా బక్కారెడ్డి మాధవియాదిరెడ్డి,పల్గుట్ట 5వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థిగా రాళ్లగూడ రాంరెడ్డి, 5వ వార్డు బీజేపీ అభ్యర్థిగా కేశపల్లి వెంకట్‌రాంరెడ్డి, 10వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థిగా నడిమోళ్ల శంకర్, ఇబ్రహీంపల్లి 11వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థిగా పైండ్ల మధుసూదన్‌రెడ్డి, చేవెళ్ల 12వ వార్డు కాంగ్రెస్ పార్టీ జూకన్నగారి స్వాతిశ్రీకాంత్‌రెడ్డి, కేసారం 13వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి కాసుల రమేష్‌గౌడ్,చేవెళ్ల 16వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి దేవర సమతావెంకట్‌రెడ్డి, చేవెళ్ల 17వ వార్డు సీపీఐ అభ్యర్థిగా సార్ల వెంకటేష్, చేవెళ్ల 18వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థిగా కళ్యాణియాదగిరిలు నామినేషన్లు దాఖలు చేశారు. చేవెళ్ల మున్సిపల్ నామినేషన్ల కేంద్రాన్ని చేవెళ్ల ఇంచార్జీ ఆర్డీవో కె.వెంకట్‌రెడ్డి, సీఈవో క్రిష్ణారెడ్డిలు పరిశీలించారు. మున్సిపల్ ఎన్నికల సందర్భంగా ఎన్నికల సంఘం నిబంధనలను ఖచ్చితంగా పాటిస్తూ నామినేషన్ల ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలని, ఎన్నికల విధుల పట్ల ఎన్నికల అధికారులు జాగ్రత్తగా వ్యవహారించాలని సూచించారు. అభ్యర్థులు దాఖాలు చేసిన నామినేషన్ల పత్రాలను క్షుణ్ణంగా పరిశీలించాలని వివరించారు. అభ్యర్థులు అన్ని వివరాలతో నామినేషన్ల పత్రాలను సక్రమంగా దాఖాలు చేసేలా హెల్ప్‌డెస్క్ ద్వారా అవగాహన కల్పించాలని సూచించారు.

కార్యాలయం వద్ద ఏర్పాట్లు

మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో చేవెళ్ల మున్సిపాలిటీ కార్యాలయం వద్ద అధికారులు ఏర్పాట్లు చేశారు. నామినేషన్లు దాఖలు చేసే అభ్యర్థుల కోసం హెల్ప్‌డెస్క్, ఇంటి పన్ను వసూళ్ల కేంద్రాలను ఏర్పాటు చేశారు. 200 మీటర్ల దూరంలో బారికేట్లు ఏర్పాటు చేసి గట్టి పోలీస్ బందోబస్తు చేపట్టారు. ఈ ఏర్పాట్లను మున్సిపల్ కమిషనర్ వెంకటేశం, సీఐ ఉపేందర్, ఎస్సైలు వనం శిరీష, శిరీష, తేజశ్రీ ఎప్పటికప్పుడు పరిశీలిస్తున్నారు.



# ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక చింతనను అలవర్చుకోవాలి

– చిన్న ఎల్కిచర్లలో భక్తి శ్రద్దలతో ద్వాదశ జ్యోతిర్లింగ మహాపడిపూజ



కొందుర్గు, మేజర్‌న్యూస్(జనవరి 28): ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక చింతనను అలవర్చుకోవాలని జిజెపి రాష్ట్ర నాయకులు పాలమూరు విష్ణువర్ధన్‌రెడ్డి కోరారు. బుధవారం మండల పరిధిలోని చిన్న ఎల్కిచర్లలో గురుస్వామి కమ్మరి భూపాలాచారి ఆధ్వర్యంలో భక్తి శ్రద్దలతో ద్వాదశ జ్యోతిర్లింగ మహాపడిపూజను నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్న ఎల్కిచర్ల శివనామస్మరణతో మారుమ్రోగింది. గ్రామంలో ఆధ్యాత్మిక భావన వెల్లివిరిసింది. శివ సత్తుల విన్యాసాలు, జంగిరెడ్డి మధుర గీతాలు, శివస్వాముల శివ భజన పాటలతో భక్తులు, గ్రామస్థులు పరవశించిపోయారు. ఈ సందర్భంగా గురుస్వామి భూపాలాచారి మాట్లాడుతూ ద్వాదశ జ్యోతిర్లింగాల మహాపడిపూజ. శివుని 12 పవిత్ర రూపాలైన సోమనాథ, మల్లిఖార్జున, మహాకాళేశ్వర, ఓంకారేశ్వర, కేదారనాథ్, భీమశంకర, కాశీ విశ్వనాథ, త్రయంబకేశ్వర, వైద్యనాథ, నాగేశ్వర,



రామేశ్వర, ఘృష్ణేశ్వరలను ఆరాధించే అత్యంత శక్తివంతమైన పూజా కార్యక్రమమని వివరించారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మరాఠి రాజ్‌కుమార్, గురుస్వాములు ఈసరి సత్యనారాయణ, కొండి యాదయ్య, యాదవరెడ్డి, బిజేపి మండలాధ్యక్షులు చిట్టెం లక్ష్మీకాంత్‌రెడ్డి, నాయకులు ఈ శ్రీనివాస్, సి శ్రీనివాస్, గ్రామస్థులు మహేశ్‌కుమార్, అంచ రాములు, డాక్టర్ పి వెంకటేశ్, మధు, అంజనేయలు, మాజీ సర్పంచ్ కృష్ణయ్య, గ్రామస్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## బడంగ్‌పేట్‌లో దోమల బెడదపై బీజేపీ వినూత్న నిరసన

**మస్కిటో బ్యాట్లు, ఫాగింగ్‌తో అధికారుల నిర్లక్ష్యాన్ని ఎండగట్టిన నాయకులు**

బాలాపూర్, మేజర్ న్యూస్ (జనవరి 28): జీహెచ్ఎంసీ బడంగ్‌పేట్ సర్కిల్ పరిధిలో దోమల బెడద రోజు రోజుకు తీవ్ర
మవుతుండటంపై బీజేపీ నాయకులు వినూత్న రీతిలో నిరసన వ్యక్తం చేశారు. బీజేపీ బడంగ్‌పేట్ అధ్యక్షుడు రాళ్లగూడెం రామకృష్ణ ఆధ్వర్యంలో సర్కిల్ కార్యాలయం ఎదుట మస్కిటో బ్యాట్లు చేతబట్టి, ఫాగింగ్ చేస్తూ ధర్నా నిర్వహించి అధికారుల నిర్లక్ష్యాన్ని ప్రజల ముందుకు తీసుకొచ్చారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ... జిల్లెల్లగూడ, మీర్‌పేట్, ప్రశాంతి హిల్స్, బడంగ్‌పేట్, నాదర్గుల్, బాలాపూర్ వంటి ఆరు డివిజన్లలో దోమలు నియంత్రణకు అతీతంగా పెరిగి
పోయాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. నిద్రలేమి,డెంగ్యూమలేరియా వంటి వ్యాధుల భయంతో కాలనీవాసులు ఇబ్బందులు పడుతున్నా పాలకులు, అధికారులు స్పందించడం లేదని విమర్శించారు. ఫాగింగ్ పేరుతో మున్సిపల్ సిబ్బంది కాలయాపన చేస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారని ఆరోపించారు. ప్రజలు ప్రాణాలు కోల్పోయే వరకు చర్యలు ఉండవా..అంటూ ప్రశ్నించారు.? వెంటనే ఫాగింగ్‌తో పాటు లార్వా నివారణ చర్యలు చేపట్టి దోమల సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని డిమాండ్ చేశారు. అలాగే మాజీ మంత్రి, స్థానిక ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి పాలన పూర్తిగా విఫలమైందని రామకృష్ణ తీవ్రంగా ఎండగట్టారు. క్యాంపు కార్యాలయాల్లో సమీక్షలు జరిపి ప్రకటనలకే పరిమితమవుతూ, ప్రజా క్షేత్రంలోకి వచ్చి సమస్యలను ప్రత్యక్షంగా పరిష్కరించడం లేదని విమర్శించారు. గత ప్రభుత్వ హయాంలో కోట్ల రూపాయలు వెచ్చించి ఏర్పాటు చేసిన ఎస్ఎన్‌డీపీ నాళాలు ప్రయోజనం చేకూర్చలేకపోయాయని తెలిపారు. డ్రైనేజీ సమస్యలు పరిష్కారం కాకపోవడంతో



మురుగునీరు చెరువుల్లోకి చేరి దోమల సమస్య మరింత తీవ్రతరం అవుతోందన్నారు. చెరువులు మురుగు నీటితోకాలుష్యకుప్పలుగా మారి దుర్గంధం, గుర్రపు డెక్క విపరీతంగా పెరిగి దోమల ఉత్పత్తి కేంద్రాలుగా మారాయని చెప్పారు. ఈ పరిస్థితికి మున్సిపల్ అధికారులు గత పాలకులే పూర్తి బాధ్యత వహించాలని హెచ్చరించారు. తక్షణమే చర్యలు తీసుకోకపోతే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని బీజేపీ నాయకులు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మీర్‌పేట్ 1, 2 అధ్యక్షులు తులసి ముఖేశ్ ముదిరాజ్, పసునూరి బిక్షపతి చారి, సీనియర్ నాయకులు పోరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, పెండ్యాల నరసింహ, కీసర గోవర్ధన్ రెడ్డి, సుల ప్రభాకర్, కరుణానిధి, కొంతం ప్రకాశ్ రెడ్డి, పద్మ, మీనాక్షి, కావ్య, మురళీధర్ రెడ్డి, కుంటి భాస్కర్, సురేందర్ రెడ్డి, రేసు నరసింహారెడ్డి, కల్లెం లక్ష్మారెడ్డి, సైదులు, పవన్, బిట్టు సతీష్, నందా మల్లేష్, రాఘవేందర్, సిద్ధాల శ్రీనివాస్, బుచ్చి రాములు, విక్కీ సాగర్, బీమ్ రాజ్, ఎడ్ల మల్లేష్, రామాచారి తదితరులు పాల్గొన్నారు.

## రాగన్నగూడలో ఘనంగా మహారుద్ర సహిత సహస్రచండీ యాగం ప్రారంభం





తుర్కయంజాల్, మేజర్ న్యూస్,( జనవరి 28 ) :తొర్రూర్ డివిజన్ పరిధిలోని రాగన్నగూడలో బుధవారం శ్రీ రేణుక రాజరాజేశ్వరి పీఠం ఆధ్వర్యంలో మెళ్ళూరి నవీన్ శర్మ నిర్వహణలో జరిగిన సహస్రచండీ యాగంను ఘనంగా ప్రారంభించారు. సహస్రచండీ భాగంలో భాగంగానే అయ్యప్ప స్వామి అభిషేకం, గణపతి పూజలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి శ్రీ జగద్గురు పుష్పగిరి శంకరాచార్య మహా సంస్థాన పీఠాధిపతులు జగద్గురు శ్రీశ్రీశ్రీ మదభినవోద్దండ విద్యాశంకర భారతి మహాస్వామి హాజరై ప్రవచనాలు చెప్పడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సహస్ర చండీయాగం వల్ల ప్రకృతి బాగుంటుందన్నారు. అనంతరం యాగానికి విచ్చేసిన భక్తులకు అన్న ప్రసాదాలను ఏర్పాటు చేశారు.

## షాబాద్ తహసీల్దార్ ఎండి అన్వర్‌కు ఘన సన్మానం

**ప్రజాసేవకు గుర్తింపు**



షాబాద్, మేజర్ న్యూస్ (జనవరి 28)ఉత్తమ తహసిల్దార్ అవార్డు గ్రహీతగా ఎంపికైన షాబాద్ మండల తహసీల్దార్ ఎండి అన్వర్ ను ముద్దెంగూడ మాజీ ఎంపీటీసీ కుమ్మరి చెన్నయ్య , సంకెపల్లిగూడ గ్రామస్తులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయనకు శాలువాతో పాటు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు పాల్గొని మాట్లాడారు. తాసిల్దార్ ఎండి అన్వర్ రెవెన్యూ పరిపాలనలో పారదర్శకత పాటిస్తూ, ప్రజా సమస్యల పరిష్కారంలో చిత్తశుద్ధితో పనిచేస్తున్నారని కొనియాడారు. భూసంబంధిత సమస్యల పరిష్కారం, ప్రభుత్వ పథకాల అమలులో ఆయన సేవలు అభినందనీయమని పేర్కొన్నారు. ఉత్తమ తహసిల్దార్ అవార్డు లభించడం షాబాద్ మండలానికే గర్వకారణమని తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇదే సేవాభావంతో ప్రజలకు అందుబాటులో ఉండాలని ఆకాంక్షించారు. కార్యక్రమం ఉత్సాహంగా కొనసాగగా, ఎండి అన్వర్ అందరి అభినందనలకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## ప్రారంభమైన నామినేషన్ల దాఖలు ప్రక్రియ



ఆమనగల్లు, మేజర్ న్యూస్ (జనవరి 28) ఆమనగల్లు మున్సిపాలిటీకి నిర్వహిస్తున్న ఎన్నికలకు తొలిరోజు బుధవారం నామినేషన్ల స్వీకరణ కార్యక్రమం ప్రారంభమైంది ఈ సందర్భంగా మున్సిపాలిటీలోని 15 వార్డులకు గాను కౌన్సిలర్ స్థానాలకు 8 మందినామినేషన్లు దాఖలు చేసినట్లు మున్సిపల్ కమిషనర్, జిల్లా ఎన్నికల ఉప అధికారి శంకర్ తెలిపారు.

## పేదల కోసం నిరంతర సేవ - సామల సందీప్ రెడ్డి

### పోచారం పరిధిలో బాధిత కుటుంబాలకు ఆర్థిక అండ





**ఘట్‌కేసర్ రూరల్, మేజర్ న్యూస్ (జనవరి 28) :** పేదలు, బలహీన వర్గాల సంక్షేమమే లక్ష్యంగా ఎస్‌వైఆర్ ఫౌండేషన్ నిరంతర సేవా కార్యక్రమాలు చేపడుతున్నట్లు బీఆర్ఎస్ పార్టీ యువ నాయకుడు, ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి సామల సందీప్ రెడ్డి తెలిపారు. అనుకోని పరిస్థితుల్లో కుటుంబ పెద్దను కోల్పోయి ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న కుటుంబాలకు అండగా నిలవడం సామాజిక బాధ్యత అని ఆయన అన్నారు. ఘట్‌కేసర్ సర్కిల్ పోచారం డివిజన్ పరిధిలోని చౌదరిగూడ గ్రామం వెంకటసాయి నగర్ ఫేజ్--1కు చెందిన కొలిచెర్ల సువర్ణ, బజ్జూరి రాంమూర్తి, అలాగే అన్నోజిగూడ రాజీవ్ గృహకల్ప కాలనీకి చెందిన ఆర్.హరికుమార్, సూర్యప్రకాశ్ ఇటీవల మృతి చెందగా, బాధిత కుటుంబాలను పరామర్శించి, ఈ కుటుంబాలు తీవ్ర ఆర్థిక సంక్షోభంలో ఉన్న విషయం తెలుసుకున్న ఫౌండేషన్ వెంటనే స్పందించింది. బుధవారం ఒక్కో కుటుంబానికి రూ.10 వేల చొప్పున, మొత్తం రూ.40 వేల ఆర్థిక సహాయం సామల సందీప్ రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కష్టకాలంలో ఉన్న కుటుంబాలకు చేయూతనివ్వడం మానవతా ధర్మం అని తెలిపారు. రాజకీయాలకు అతీతంగా సేవా కార్యక్రమాలు కొనసాగిస్తాము అని పేర్కొన్నారు. సమాజంలోని అన్ని వర్గాల సంక్షేమానికి ఎల్లప్పుడూ ముందుంటాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, ఎస్?వైఆర్ ఫౌండేషన్ సభ్యులు, టీమ్ ఎస్ఎస్ఆర్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## నిన్నటి కన్నీళ్లకు ఈరోజు అండగా... రేపటి ఆశలకు వైఎస్ రెడ్డి ట్రస్ట్ తోడు

### సహాయం చేయడం కాదు జీవితాలకు దిశ చూపడమే వైఎస్‌రెడ్డి ట్రస్ట్ లక్ష్యం




**ఘట్‌కేసర్, మేజర్ న్యూస్(జనవరి, 28):** గ్రేటర్ హైదరాబాద్ ఏదులాబాద్ డివిజన్ పరిధిలోని ఔషపూర్ గ్రామంలో పోస్టాఫీస్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా వైఎస్ రెడ్డి ట్రస్ట్ ఆధ్వర్యంలో సుకన్య సమృద్ధి యోజన కింద ఆడపిల్లలకు ఖాతాలు ఓపెన్ చేసి ఖాతా పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా "సహాయం చేయడం కాదు... జీవితాలకు దిశ చూపడమే వైఎస్ రెడ్డి ట్రస్ట్ లక్ష్యం" అనే భావనను కార్యరూపంలో చూపిస్తూ, ఆడపిల్లల భవిష్యత్తుకు ఆర్థిక భద్రత కల్పించే ఈ కార్యక్రమాన్ని ముందుకు తీసుకువచ్చారు. ఈ కార్యక్రమానికి మాజీ ఎంపీపీ, మేడ్చల్ నియోజకవర్గ బీజేపీ ఇంచార్జ్ ఏనుగు సుదర్శన్ రెడ్డి స్పాన్సర్?గా నిలిచి, ఆడపిల్లల భవిష్యత్తుకు ఆర్థిక భద్రత కల్పించే ఈ పథకాన్ని ముందుండి ప్రోత్సహించారు. ఖాతాలు ప్రారంభించిన అనంతరం ఖాతా పుస్తకాలను మాజీ సర్పంచ్ ఏనుగు కావేరి మచ్చేందర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ ఏనుగు లక్ష్మారెడ్డి ఆడపిల్లలకు వారి చేతుల మీదుగా అందజేశారు.

ఈ సందర్భంగా కావేరి మాట్లాడుతూ, సుకన్య సమృద్ధి యోజన ప్రతి తల్లిదండ్రులు తప్పక వినియోగించుకోవాల్సిన పథకమని, ఇది ఆడపిల్లల చదువు, భవిష్యత్తు భద్రతకు బలమైన ఆధారమని తెలిపారు. అలాగే వైఎస్ రెడ్డి ట్రస్ట్ గ్రామ ప్రజలకు ఎల్లవిధాలుగా అండగా ఉంటుందని, విద్య, సంక్షేమం, సామాజిక సేవల రంగాల్లో తమ సహకారం నిరంతరం కొనసాగుతుందని గ్రామ ప్రజలకు భరోసా ఇచ్చారు.

# మున్సిపల్ ఎన్నికల పర్యవేక్షణకు ప్రత్యేక బృందాలు

- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మను చౌదరి
- ఆలియాబాదు, ఎల్లంపేట, మూడుచింతలపల్లి

### మున్సిపాలిటీలకు ఫ్లయింగ్ స్క్వాడ్, స్టాటిక్ సర్వైలెన్స్ టీమ్‌ల నియామకం

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (జనవరి 28):** మున్సిపాలిటీలు, మున్సిపల్ కార్పొరేషన్‌ల సాధారణ ఎన్నికలు?2026ను స్వేచ్ఛాయుతంగా, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి (ఐఏఎస్) బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జిల్లాలోని ఆలియాబాదు, ఎల్లంపేట, మూడుచింతలపల్లి మున్సిపాలిటీలకు ఫ్లయింగ్ స్క్వాడ్ టీమ్‌లు, స్టాటిక్ సర్వైలెన్స్ టీమ్‌లు నియమించినట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.ఎన్నికల సమయంలో నగదు, మద్యం, బహుమతులు, ఇతర ప్రలోభాల పంపిణీతో పాటు ఎన్నికల నియమావళి ఉల్లంఘనలను అరికట్టేందుకు ఈ బృందాలు 24 గంటల పాటు రెండు షిఫ్టులలో విధులు నిర్వహించనున్నాయి.

షిఫ్ట్ 1 : ఉదయం 6.00 గంటల నుంచి సాయంత్రం 6.00 గంటల వరకు
షిఫ్ట్ 2: సాయంత్రం 6.00 గంటల నుంచి ఉదయం 6.00 గంటల వరకు
ఆలియాబాదు మున్సిపాలిటీ ఫ్లయింగ్ స్క్వాడ్ టీమ్ 1 (షిఫ్ట్ 1)
సంయుక్త నాయబ్ తహసీల్దార్ (టీమ్ లీడర్) 9000288872
మనోజ్ పీసీ, జీనోమ్ వ్యాలీ పీఎస్ 8712510970
నటరాజ్ హెచ్‌సీ, పెట్‌బషీరాబాద్ పీఎస్ 9849777395
శంకర్ పీసీ, పెట్‌బషీరాబాద్ పీఎస్ 8885612388
జి. మధు గౌడ్ వీడియోగ్రాఫర్ 9963149143 ఫ్లయింగ్ స్క్వాడ్ టీమ్
టీమ్ 2 (షిఫ్ట్ 3):
అలాజీ – ఏఈఈ, హౌసింగ్ 8712032824
వి. శేఖర్ పీసీ, జీనోమ్ వ్యాలీ పీఎస్ 8712510710
శంకర్ హెచ్‌సీ, పెట్‌బషీరాబాద్ పీఎస్ 9550249324
హర్షద్ పీసీ, పెట్‌బషీరాబాద్ పీఎస్ 9347515536
ఎ. నరేందర్ వీడియోగ్రాఫర్ 9121634092
స్టాటిక్ సర్వైలెన్స్ టీమ్‌లు:
మంగతయారు అసిస్టెంట్ మేనేజర్, టిజిఎస్‌టిఎల్ 8019612390
ఎస్‌కే రహీం – హెచ్‌సీ, జీనోమ్ వ్యాలీ పీఎస్ 9701526299
రాములు పీసీ, పెట్‌బషీరాబాద్ పీఎస్ 7386683228
అంజిలప్ప పీసీ, పెట్‌బషీరాబాద్ పీఎస్ 9912300079
కె. లక్ష్మణ్ వీడియోగ్రాఫర్ 9603748186
చ. రంజిత్ ఏఈఈ, ఆర్ – బీ 8500718533
పి. జ్ఞానేశ్వర్ హెచ్‌సీ, జీనోమ్ వ్యాలీ పీఎస్ 9866166850
శ్రీనివాస్ రావు ఏఎస్ఐ, పెట్‌బషీరాబాద్ పీఎస్ 9885716759
మల్లా రెడ్డి హెచ్‌సీ, పెట్‌బషీరాబాద్ పీఎస్ 9490033347
వి. వెంకటేశ్వర్లు వీడియోగ్రాఫర్ 9912818678
ఎల్లంపేట మున్సిపాలిటీ ఫ్లయింగ్ స్క్వాడ్:
టీమ్ 1 (షిఫ్ట్ 1):
ఎస్. అనుష నాయబ్ తహసీల్దార్ (టీమ్ లీడర్) 7702039768
వెంకట్రమణ ఏఎస్ఐ, దుండిగల్ పీఎస్ 9848060919
ప్రియాంక డబ్ల్యూపీసీ, మేడ్చల్ పీఎస్ 8712509935
కె. రమేష్ పీసీ, దుండిగల్ పీఎస్ 8985295642
వేణు వీడియోగ్రాఫర్ 9848063348
ఫ్లయింగ్ స్క్వాడ్ టీమ్ 2 (షిఫ్ట్ 2):
అశోక్ డీఈ, హౌసింగ్ 7330733739
కె. రాజేష్ హెచ్‌సీ, దుండిగల్ పీఎస్ 8712509844
వెంకట్ రెడ్డి హెచ్‌సీ, మేడ్చల్ పీఎస్ 9573112933
ఎన్. కృష్ణయ్య పీసీ, దుండిగల్ పీఎస్ 9640930656
రాజీ రెడ్డి వీడియోగ్రాఫర్ 9391364702
స్టాటిక్ సర్వైలెన్స్ టీమ్‌లుప్రదీప్ రెడ్డి నాయబ్ తహసీల్దార్ (ఎలక్షన్) 8978284072
కృష్ణ రావు ఏఆర్ ఎస్ఐ, మేడ్చల్ పీఎస్ 9392613449
మహేందర్, నర్సిములు, రజినీకాంత్, జైపాల్ కుమార్,బి. వెంకటేశ్వర్లు, తిరుపతి, బి. బాల్ రెడ్డి, రామ్ రెడ్డి తదితరులు విధులు నిర్వహించనున్నారు.
మూడుచింతలపల్లి మున్సిపాలిటీ ఫ్లయింగ్ స్క్వాడ్: టీమ్ 1 (షిఫ్ట్ )
నవీన్ ఏఈఈ, ఎంబీ గ్రిడ్ 9392744794
టి. రామ్ రెడ్డి హెచ్‌సీ, షామీర్‌పేట్ పీఎస్ 8074563442
వేణుగోపాల్ హెచ్‌సీ, నేరెడ్‌మెట్ పీఎస్ 9849048058
ఎన్. శ్రీనివాస్ హెచ్‌సీ, బొల్లారం పీఎస్ 8712570975
ఎ. సురేష్ వీడియోగ్రాఫర్ 8247450864
ఫ్లయింగ్ స్క్వాడ్ టీమ్ 2 (షిఫ్ట్ 3)
శివ నాయబ్ తహసీల్దార్ 9000786663
హెచ్. దీందయాల్ సింగ్ ఏఎస్ఐ, బొల్లారం పీఎస్ 8712569943
అరుణ్ కుమార్ హెచ్‌సీ, షామీర్‌పేట్ పీఎస్ 8712567173
ఎం. వెంకటేశం హెచ్‌సీ, బొల్లారం పీఎస్ 8712570970
రాజు వీడియోగ్రాఫర్ 9849123852
స్టాటిక్ సర్వైలెన్స్ టీమ్‌లు:
హెచ్. స్ఫూర్తి, ఎస్. భాస్కర్ రెడ్డి, నరేందర్ గౌడ్,ఎస్. జశ్వంత్ కుమార్, బాబు, ప్రశాంత్,జె. నర్సి రెడ్డి, గులాం రసూల్, బి. నరేందర్ నాయక్, శ్రీను తదితరులు రెండు షిఫ్టులలో విధులు నిర్వహించనున్నారు. జిల్లాలో నియమితమైన అన్ని బృందాలు సంబంధిత మున్సిపల్ కమిషనర్లు, రిటర్నింగ్ అధికారులు, నోడల్ అధికారులతో సమన్వయం చేసుకొని పని చేయాలని, తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం జారీ చేసిన మార్గదర్శకాలను కచ్చితంగా అమలు చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి ఉత్తర్వుల్లో స్పష్టం చేశారు.

## ప్రభుత్వ పథకాల పట్ల ప్రజలు అవగాహన కలిగి ఉండాలి

- పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి





**కుల్కచర్ల, మేజర్ న్యూస్ (జనవరి 28):** ప్రభుత్వ పథకాలపై ప్రజలు అవగాహన కలిగి ఉండి సద్వినియోగం చేసుకోవాలని పరిగి శాసనసభ్యులు రామ్మోహన్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం కుల్కచర్ల మండల పరిధిలోని సాల్వీడు గ్రామంలో చెంచు కుటుంబాలకు మంజూరైన బోర్లను ప్రారంభించారు. ఈ సందర్భంగా రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ... రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభు త్వం అన్ని వర్గాల అభివృద్ధికి కృషి చేస్తుందని, దశలవారీగా గ్రామాలలో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసి జిల్లా ఉపాధ్యక్షుడు బోలుసాని భీంరెడ్డి, మండల మార్కెట్ కమిటీ చైర్మన్ బిఎస్ ఆంజనేయులు ముదిరాజ్, ఎమ్మార్వో మనోహర్ చక్రవర్తి, ఎంపీడీవో రామకృష్ణ నాయక్, సాల్వీడ్ గ్రామ సర్పంచ్ లక్ష్మమ్మ, దీప్లా నాయక్ తండ గ్రామ సర్పంచ్ అంజలి భరత్ కుమార్, ఘనాపూర్ సర్పంచ్ రవీందర్ నాయక్, కుల్కచర్ల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి గోపాల్ నాయక్, కాంగ్రెస్ పార్టీ నాయకులు లాలు, బచ్చిరెడ్డి, లక్ష్మయ్య, గ్రామస్తులు మహిళలు, యువజన సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలి



**కుల్కచర్ల, మేజర్ న్యూస్ (జనవరి 28):** విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని సర్పంచ్ చిన్న లక్ష్మమ్మ, ఉప సర్పంచ్ సంధ్యారాణి పేర్కొన్నారు. బుధవారం మండల పరిధిలోని సాల్వీడ్ ప్రభుత్వ పాఠశాలలో సీఎం కప్ క్రీడలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంత యువకులు దేశవాళి క్రీడల్లో రాణించాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాంచందర్, ఉపాధ్యాయ బృందం స్వయం ప్రకాష్, తులసి నాయక్, వెంకటేష్ రమేష్ కుమార్ వ్యాయామ ఉపాధ్యాయులు కేశవులు, సంతోష, వార్డు సభ్యులు అంజమ్మ, మాజీ సర్పంచ్ రాములు తదితరులు పాల్గొన్నారు.

# నాయి బ్రాహ్మణ సేవా సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ



బాలాపూర్, మేజర్ న్యూస్ (జనవరి 28): రాష్ట్రవ్యాప్తంగా నాయి బ్రాహ్మణుల ఐక్యత, వృత్తి పరిరక్షణే లక్ష్యంగా నాయి బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఘనంగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు పాల్వాయి శ్రీనివాస్ నాయి, గౌరవాధ్యక్షులు గడల సత్యనారాయణ, ప్రశాంత్ కుమార్, ప్రధాన కార్యదర్శి కామాటి రవీందర్, సంఘ అధ్యక్షులు కామోజీ తిరుపతయ్య పాల్గొని క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న నాయి బ్రాహ్మణ సోదరులు, అన్నలు, అక్కలు, బంధువులందరికీ పేరుపేరునా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కటింగ్ షాపుల నిర్వహణ దుర్భరంగా మారింది, ప్రస్తుత పరిస్థితుల్లో కటింగ్ షాపులు నిర్వహిస్తున్న నాయి బ్రాహ్మణుల పరిస్థితి అత్యంత దుర్భరంగా మారిందని సంఘ నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు.

షాపులు సరిగా నడవకపోవడం, అధిక అద్దెలు, అడ్వాన్సుల భారం, పక్కపక్కనే ఏర్పడుతున్న షాపులు, కార్పొరేట్ కటింగ్ షాపులు అతి తక్కువ రేట్లతో సేవలు అందించడం వలన పేద కుటుంబాలు ఆర్థికంగా చితికిపోతున్నాయని

### కుల ఐక్యతతోనే వృత్తి, భవిష్యత్తు పరిరక్షణ.. నాయకుల పిలుపు

పేర్కొన్నారు. ఐక్యత లేకపోవడమే ప్రధాన సమస్య కుల పెద్దలు, నాయకులమని చెప్పుకునే కొందరు వ్యక్తులు వ్యక్తిగత ఈగోలు, ద్వేషాలతో సంఘానికి దూరంగా ఉంటూ, పేద నాయి బ్రాహ్మణులకు అండగా నిలవడంలోవిఫలమవుతున్నారని విమర్శించారు. ఒకే కులంలో ఐక్యత లేకపోవడం వలన ఇతర కులస్తులు కార్పొరేట్ రూపంలో మన వృత్తిలోకి ప్రవేశిస్తున్నారని తెలిపారు. రాజకీయ ప్రాతినిధ్యం లేక నష్టపోతున్నాం అన్నారు.

చట్టసభల్లో మన కులానికి తగిన ప్రాతినిధ్యం లేకపోవడం వల్ల ప్రభుత్వ రాయితీలు, ఫెడరేషన్, కార్పొరేషన్ నిధులు సరిగా రాబట్టుకోలేకపోతున్నామని అన్నారు. ఇతర కులాలు రాజకీయంగా, ఆర్థికంగా అభివృద్ధి చెందుతుంటే, మంగళప్రదమైన వృత్తిలో ఉన్న మన మంగలి కులం వెనుక బడిపోతున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. గర్వించదగిన చరిత్ర మనది నాయి బ్రాహ్మణులు విద్యా వంతులు, తెలివైన మేధో సంపత్తి గలవారని, ఇతరులను మోటివేట్ చేసే శక్తి ఉన్నవారని తెలిపారు. మన పూర్వీకులు రాజులు, వైద్యులు, మంత్రసానులు కాగా, భారతరత్న కర్పూర్ ఠాగూర్, తమిళనాడు ముఖ్యమంత్రి ఎం.కే. స్టాలిన్ వంటి ప్రముఖులు మన కులానికి ఆదర్శమని గుర్తు చేశారు. 300 ఫీట్ల నిబంధన కచ్చితంగా అమలు చేయాలి, మన వృత్తి, కులం, సంఘాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్క నాయి బ్రాహ్మణుడిపై ఉందని అన్నారు. ఇతర కులస్తులు కటింగ్ షాపులు ఏర్పాటు చేసినా, నిర్వహించినా 300 ఫీట్ల నిబంధనను స్థానిక సంఘాలు తప్పనిసరిగా అమలు చేయాలి అని స్పష్టం చేశారు. నా వంతు పూర్తి సహాయ సహకారం నాయి బ్రాహ్మణుల వృత్తి పరిరక్షణ, కులాభివృద్ధి కోసం సంఘ నిబంధనల ప్రకారం ముందుకు సాగుతూ, కటింగ్ షాపులు నిర్వహిస్తున్న ప్రతి ఒక్కరికీ తన వంతు పూర్తి సహాయ సహకారాలు అందిస్తానని ఈ సందర్భంగా సంఘ అధ్యక్షులు కామోజీ తిరుపతయ్య హామీ ఇచ్చారు.

# ఉత్తమ తహసీల్దార్ అవార్డు గ్రహీత ఎండి అన్వర్‌కు ఘన సన్మానం

### షాబాద్ మండల రెవెన్యూ కార్యాలయంలో అభినందనలు

షాబాద్, మేజర్ న్యూస్ (జనవరి 28) షాబాద్ మండల తాసిల్దార్‌గా సమర్థవంతమైన పాలనతో ప్రజల మన్ననలు పొందిన ఎండి అన్వర్ ఉత్తమ తహసిల్దార్ అవార్డు పొందిన సందర్భంగా, షాబాద్ మండల రెవెన్యూ కార్యాలయంలో గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కావలి చంద్రశేఖర్ ఆయనను ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో షాబాద్ మండల సర్పంచ్ సంఘం అధ్యక్షులు, అంతారం సర్పంచ్ ఈగ ప్రభాకర్ రెడ్డి, సంకపల్లి గూడ సర్పంచ్ కుమ్మరి లావణ్య చెన్నయ్య, హైతాబాద్ సర్పంచ్ శాంతమ్మ యాదయ్య , షాబాద్ సర్పంచ్ గుండాల అశోక్, షాబాద్ ఉప సర్పంచ్ దండు రాహుల్ గుప్త పాల్గొన్నారు. అలాగే కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చీమల నర్సింహులు, సుభాష్ రెడ్డి, మహమ్మద్ అహ్మద్ జానీ, బేగరి శేఖర్, కుమ్మరి శివరాములు, వార్డు మెంబర్ సత్యం, గౌరీశ్వర్ ముదిరాజ్, చాగంటి శ్రీనివాస్, అత్తిలి శ్రీనివాస్ రెడ్డి, శ్రీపాల్ రెడ్డి, ఆమీర్, రవి, గౌస్ పాషా, ప్రవీణ్, రాఘవేందర్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... తహసీల్దార్ ఎండి అన్వర్ రెవెన్యూ



పరిపాలనలో పారదర్శకతతో పాటు ప్రజా సమస్యల పరిష్కారంలో చురుకుగా వ్యవహరిస్తూ, షాబాద్ మండలానికి మంచి పేరు తీసుకువచ్చారని ప్రశంసించారు. ఆయనకు లభించిన ఉత్తమ తహసిల్దార్ అవార్డు మండల ప్రజలకు గర్వకారణమని తెలిపారు. కార్యక్రమం ఉత్సాహభరితంగా కొనసాగగా, పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు ఎండి అన్వర్ మరింత ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు.

# ఆదర్శ గ్రామపంచాయతీగా దర్మ్యతండా..

- అధర్శంగా నిలిచిన నూతన సర్పంచ్ చందు నాయక్...

- నిరుపేద కుటుంబాల పెళ్లిళ్లకు ఉచితంగా 100 కే జిల బియ్యం, 15 కే జి ల వంట నూనె..

- హర్షం వ్యక్తం చేసిన తండలా ప్రజలు..




జిల్లేడు– చౌదరి గూడెం: మేజర్ న్యూస్:( జనవరి:28): చౌదరి గూడెం మండల పరిధిలోని ధర్మ్యా తండా లో నూతన సర్పంచ్ గా ఎన్నికైన చందు నాయక్ ఒక వినూత్న ఆలోచనలకు అనుగుణంగా మా గ్రామపంచాయతీ పరిధిలోని అన్ని తండాలలో ఉన్న నిరుపేదల ను ఆదుకుంటానని ఆయన తెలిపారు. సర్పంచ్ చందు నాయక్ మాట్లాడుతూ మా గ్రామపంచాయతీ పరిధిలోని 7 తండాల్లోని గిరిజన యువత, యువతుల పెళ్లిళ్లకు 100 కే జి ల బియ్యం, అలాగే 15 కే జి ల వంటనూనె అందిస్తానని ఆయన హామీ ఇచ్చారు. నేను 5 ఏళ్లవరకు ఈ సరపార చేయాలని నేను ఒక సంకల్పంతో ముందుకెళ్తనని ఆయన పేదలకు ఉచితంగా అందిస్తానని ఆయన తెలిపారు. అలాగే ప్రభుత్వ పథకాలు ఇందిరమ్మ ఇళు ్ల కానీ, మరి ఏ పనులు వచ్చిన అన్ని ప్రభుత్వ పథకాలను అమలు చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి వెంకటయ్య, ఉప సర్పంచ్ రాజు, వార్డు సభ్యులు జమునా బై, ఆర్తి, బుజ్జి. పెంట మ్మ, శంకర్, అనిల్, ఉపాధ్యాయులు జగన్, అంగన్వాడీ టీచర్ లక్ష్మి, సంగీత, గోవిందమ్మ, డీలర్ పిర్య నాయక్, మంగ్య నాయక్, మాణిక్య, రాములు, హన్మ్యా, హిర్య, గోపాల్, శివ, మంగ్యా, కిషన్, సుబ్యా, తదితరులు పాల్గొన్నారు.

### అందాల నటి ప్రియాంక మోహన్‌తో కలిసి...

### 4 కొత్త స్టోర్‌లను ప్రారంభించిన కుషల్స్ ఫ్యాషన్ జ్యువెలరీ

తెలంగాణ బ్యూరో ప్రతినిధి : భారతదేశంలోని ప్రముఖ ఫ్యాషన్ మరియు వెండి ఆభరణాల బ్రాండ్ అయిన కుషల్స్, నేడు హైదరాబాద్‌లో 4 కొత్త స్టోర్‌లను ప్రారంభించినట్లు వెల్లడించింది. ఇది తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా బ్రాండ్ విస్తరణలో ఒక ముఖ్యమైన మైలురాయిని సూచిస్తుంది. కొండాపూర్ స్టోర్‌లో భారీ ప్రారంభోత్సవ వేడుక జరిగింది. ఈ కార్యక్రమానికి ఆకర్షణను మరియు ఉత్సాహాన్ని జోడిస్తూ, ఈ వేడుకలో ప్రముఖ దక్షిణ భారత అందాల నటి మరియు దక్షిణ భారతదేశం కోసం కుషల్స్ యొక్క కొత్త బ్రాండ్ అంబాసిడర్ ప్రియాంక మోహన్ హాజరయ్యారు. కొత్తగా ప్రారంభించబడిన ప్రతి స్టోర్ సుమారు 1300 చదరపు అడుగుల నుండి 1700 చదరపు అడుగుల వరకు విస్తరించి, ఆత్మీయ, లీనమయ్యే, ఉన్నతమైన షాపింగ్ అనుభవాన్ని అందించడానికి ఆలోచనాత్మకంగా రూపొందించబడింది. ఐదు వేలకు పైగా జాగ్రత్తగా రూపొందించిన డిజైన్లతో, ఈ స్టోర్ లు వేడుక నుండి సొగసైన వర్క్ వేర్ , అద్భుతమైన పెళ్లి సెట్లు మరియు రోజువారీ నిత్యావసరాలు వరకు విస్తృతమైన ఆభరణాలను ప్రదర్శిస్తాయి. యాంటిక్, కుందన్, జిర్కాన్, టెంపుల్ మరియు స్టెర్లింగ్ సిల్వర్ ఆభరణాలతో సహా విభిన్న శ్రేణి డిజైన్లను వినియోగదారులు అన్వేషించవచ్చు. నెక్లెస్‌లు, చెవిరింగ్ లు , ఫింగర్ రింగ్‌లు, బ్రాస్‌లెట్‌లు, కడియాలు, కడాలు, మాంగ్ టికాలు మరియు బ్రోచెస్‌ల యొక్క వైవిధ్యమైన ఎంపిక

# ఇందిరమ్మ ఇళ్ళను త్వరితగతిన పూర్తి చేయాలి

### చుక్కాపూర్ సర్పంచ్ మాకం వీరేశలింగం



తలకొండపల్లి, మేజర్‌న్యూస్ (జనవరి 28) : మండల పరిదిలోని చుక్కాపూర్ గ్రామ పంచాయతీ పరిధిలోని ఎడవల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో భాగంగా గ్రామానికి చెందిన గుడ్డేటి అనిత భర్త గిరికి మంజూరైన ఇంటికి బుధవారం స్లాబ్ నిర్మాణాన్ని గ్రామ సర్పంచ్ మాకం వీరేశలింగం కొబ్బరి కాయ కొట్టి ప్రారంబించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాకం వీరేశలింగం మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు త్వరితగతిన నిర్మాణాలు చేపట్టి పూర్తి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ లావణ్యశ్రీనివాస్, వార్డు సభ్యులు దుగ్గాపురం శివుడు, గుడ్డేటి విష్ణు, లావణ్యచంద్రకుమార్, మాజీ ఎంపీటీసీ దాసరి యాదయ్య, కాంగ్రెస్ నాయకులు ఏమిరెడ్డి రంగారెడ్డి, గుడ్డేటి శ్రీను, గుడ్డేటి కల్యాణ్, టి. శ్రీను, కుమ్మరి రఘు, కడారి పర్వతాలు, రాములు, టి. మల్లేష్, రామకృష్ణ, ఎల్లయ్య, కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

# అట్టహాసంగా నామినేషన్ల పర్వం



ఆమనగల్లు మేజర్ న్యూస్ (జనవరి 28)మున్సిపల్ ఎన్నికల నామినేషన్ల పర్వం అట్టహాసంగా కొనసాగుతుంది తొలిరోజు బిఆర్ఎస్ బలపరిచిన కౌన్సిలర్ అభ్యర్థులు మొదటి రోజు ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా డిసిసిబి డైరెక్టర్ ఆమనగల్లు సింగల్ విండో చైర్మన్ గంప వెంకటేష్ గుప్తా ఆధ్వర్యంలో రిటర్నింగ్ అధికారులకు తమ నామినేషన్ల దాఖలు కోసం ఏర్పాటుచేసిన కేంద్రంలో ఎన్నికల అధికారులు నామినేషన్ స్వీకరించారు. 8వ వార్డుకు ఎనుమల రమేష్, 4 వ వార్డుకు దుడ్డు ఆంజనేయులు యాదవ్, 10వ వార్డుకు మంచుకొండ పద్మ నామినేషన్ దాఖలు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ కమటం రాధమ్మ వెంకటయ్య, రాములు యాదవ్, శేఖర్ రెడ్డి, బాలకృష్ణ, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ రమేష్, గుత్తి బాలస్వామి, చలి చీమల సతీష్, కృష్ణ యాదవ్, గణేష్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆయా పార్టీల ప్రచారాల జోరు



చేవెళ్ల, మేజర్‌న్యూస్(జనవరి 28) ః మున్సిపల్ ఎన్నికల ప్రకటనతో చేవెళ్ల మున్సిపల్ పట్టణంలో పండుగ వాతావరణం నెలకొంది. ఆయా పార్టీల నాయకులు పార్టీల జెండాలు, ఫ్లెక్సీలతో నిండిపోయాయి. మున్సిపల్ పరిధిలో నెలకొన్న సమస్యలు, మౌళిక సధుపాయాలు, నిధుల వినియోగంపై అభ్యర్థులు హామీలు కూరుపిస్తున్నారు. ఆయా పార్టీల నుంచి పార్టీల పిరాయింపులు జోరుగా సాగుతున్నాయి. చేవెళ్ల మున్సిపాలిటీ ఏర్పాటై మొదటిసారి ఎన్నికలు కావడంతో ఆయా పార్టీల అభ్యర్థులు గెలుపులపై ధీమా వ్యక్తం చేస్తున్నారు. మున్సిపల్ పరిధిలోని ఆయా వార్డుల్లో అభ్యర్థులు పోటాపోటీగా ప్రచారంలో దూసుకుపోతున్నారు.



సూర్య
www.suryaa.com

గురువారం
29 జనవరి 2026

## మౌలిక సదుపాయాల కల్పనకు చర్యలు

### జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్, కడా ప్రత్యేకాధికారి



**కొడంగల్, మేజర్ న్యూస్ (జనవరి 28):** గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పన, అభివృద్ధి ప్రభుత్వ ధ్యేయమని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజేశ్‌రెడ్డి అన్నారు. బుధవారం కొడంగల్ మండలంలోని కస్తూర్‌పల్లి గ్రామంలో కడా ప్రత్యేకాధికారి వెంకట్‌రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ అంబయ్యగౌడ్, సర్పంచ్ లక్ష్మణ్‌గౌడ్‌తో కలిసి తాగునీటి ట్యాంక్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధిలో సర్పంచ్‌ల పాత్ర కీలకమని, ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలన్నారు. అదే విధంగా గ్రామంలో 25 కేవీ 3 విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌లను ఏర్పాటు చేయించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సుజాత పుష్పల్‌రెడ్డి, ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు శ్రీకాంత్, శశాంక్ మిశ్రా, పంచాయతీ కార్యదర్శి జగదీశ్‌గౌడ్, గ్రామస్థులు పాల్గొన్నారు.

## వికారాబాద్ మున్సిపల్‌లో మొదటి రోజు 12 నామినేషన్‌లు

**వికారాబాద్, మేజర్ న్యూస్ (జనవరి 28)**: మున్సిపల్ ఎన్నికల షెడ్యూల్ మంగళవారం సాయంత్రం వెలువడిన నేపథ్యంలో బుధవారం నుంచి నామినేషన్ల ప్రక్రియ అధికారికంగా ప్రారంభమైంది. పోలీస్ బందోబస్తు మధ్య మున్సిపాలిటీల్లో నామినేషన్ల స్వీకరణ సజావుగా కొనసాగింది. వికారాబాద్ మున్సిపాలిటీలో.. మొదటి రోజున 12 నామినేషన్లు దాఖలె యాయి. కాంగ్రెస్ పార్టీ తరఫున 9వ వార్డు నుండి 1,9,11,18,23,27,29 వార్డుల నుండి ఆ పార్టీ అభ్యర్థులు నామినేషన్‌ల దాఖలు చేశారు. బీఆర్ఎస్ నుండి 11,28,34 వార్డుల నుండి అభ్యర్థులు నామినేషన్‌లు వేశారు. అదేవిధంగా బీజేపి నుండి 24వ వార్డు నండి ఒక అభ్యర్థి నామినేషన్ వేశారు. మొత్తం నామినేషన్‌లు మొదటి రోజు 12 దాఖలు అయినట్లు కమీషనర్ విక్రంసింహారెడ్డి తెలిపారు. నామినేషన్ ప్రక్రియను ప్రశాంతంగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేసినట్లు అధికారులు తెలిపారు. ఎన్నికల నిబంధనల మేరకు నామినేషన్ల స్వీకరణ కొనసాగుతుందని స్పష్టం చేశారు.

## ఘనంగా శ్రీ వీరాంజనేయ స్వామి 65వ వార్షికోత్సవం..



**కుల్కచర్ల, మేజర్ న్యూస్ (జనవరి 28):** కుల్కచర్ల మండల పరిధిలోని ముజాహిద్ పూర్ గ్రామంలోని శ్రీ వీరాంజనేయ స్వామి ఆలయం 65వ వార్షికోత్సవ వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన పల్లకి ఊరేగింపు కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ చంద్రభూపాల్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బిఎస్ ఆంజనేయులు, వార్డు సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## మాజీ పిఎసిఎస్ చైర్మన్ పై శాఖ పరమైన చర్యలు తీసుకోవాలి..

**కుల్కచర్ల, మేజర్ న్యూస్ (జనవరి 28):** గణతంత్ర దినోత్సవం సందర్భంగా జెండా ఆవిష్కరణలో ప్రోటోకాల్ పాటించకుండా కుల్కచర్ల పిఎసిఎస్ కార్యాలయంలో మాజీ చైర్మన్ కనకం మొగులయ్య జెండా ఎగరవేశారు. ఒక మాజీ పిఎసిఎస్ చైర్మన్ అయి ఉండి జెండా ఎగురవేయడం సరైనది కాదని కుల్కచర్ల మండలం కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు వెంకటయ్య గౌడ్, లింగంపల్లి మాజీ సర్పంచ్ వెంకటయ్య గౌడ్ డిసిఓకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పిఎసిఎస్ చైర్మన్ లను తొలగించినట్లు చెప్పారు. ఏ హోదాలో జాతీయ జెండా ఎగురవేశారో తెలపాలని అన్నారు.

# ఎల్లంపేట మున్సిపాలిటీలో ఎన్నికల సందడి

- మొదటి రోజే నాలుగు నామినేషన్లు

**మేడ్చల్, మేజర్ న్యూస్ (జనవరి 28)**: ఎల్లంపేట మున్సిపాలిటీలో మున్సిపల్ ఎన్నికల నామినేషన్ ప్రక్రియ మొదటి రోజు ప్రారంభమైందని ఎన్నికల అధికారులు తెలిపారు. డబిల్పూర్ గ్రామంలోని భారత్ బైబిల్ కాలేజ్‌లో నామినేషన్ల స్వీకరణకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు మున్సిపల్ కమిషనర్ స్వామి నాయక్ బుధవారం తెలిపారు. మొదటి రోజున మొత్తం నలుగురు అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేసినట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారులు పేర్కొన్నారు. 15వ వార్డు శ్రీరంగవరం నుంచి దాది బిక్షపతి (కాంగ్రెస్), 18వ వార్డు శ్రీరంగవరం నుంచి కుమ్మరి అనిల్ కుమార్ (కాంగ్రెస్), 5వ వార్డు ఘనాపూర్ తాండ నుంచి నునావత్ పార్వతి (కాంగ్రెస్), 24వ వార్డు వట్టిపల్లి నుంచి అర్చన (బీజేపీ) అభ్యర్థులు తమ నామినేషన్లు సమర్పించినట్లు వెల్లడించారు. నామినేషన్ ప్రక్రియ సజావుగా



సాగేందుకు అవసరమైన భద్రతా చర్యలు, సిబ్బంది నియామకం పూర్తి చేసినట్లు అధికారులు తెలిపారు. ఎన్నికల నిబంధనల ప్రకారం నామినేషన్ల స్వీకరణ కొనసాగుతుందని స్పష్టం చేశారు.

## ప్రజాస్వామ్య పండుగకు నాంది

- మున్సిపాలిటీల్లో ప్రారంభమైన నామినేషన్ల పర్వం
- ఎంసీ పల్లిలో 9, అలియాబాద్‌లో 16 నామినేషన్లు దాఖలు



**శామీర్‌పేట, మేజర్ న్యూస్ (జనవరి 28)**: మున్సిపల్ ఎన్నికల షెడ్యూల్ మంగళవారం సాయంత్రం వెలువడిన నేపథ్యంలో బుధవారం నుంచి నామినేషన్ల ప్రక్రియ అధికారికంగా ప్రారంభమైంది. పోలీస్ బందోబస్తు మధ్య మున్సిపాలిటీల్లో నామినేషన్ల స్వీకరణ సజావుగా కొనసాగింది. మూడుచింతలపల్లి (ఎంసీ



పల్లి) మున్సిపాలిటీలో.. మొదటి రోజున మొత్తం తొమ్మిది నామినేషన్లు దాఖలైనట్లు మున్సిపల్ ఎన్నికల అసిస్టెంట్ అధికారి పవన్ కుమార్, రెవెన్యూ ఆఫీసర్ హర్షద్ ఒక ప్రకటనలో తెలిపారు. కాంగ్రెస్ పార్టీ తరఫున 9వ వార్డు అభ్యర్థిగా పెద్దిరెడ్డి శ్రీలత వెంకటరెడ్డి, 10వ వార్డు అభ్యర్థిగా మెరుపటి గోవర్ధన్ రెడ్డి నామినేషన్లు దాఖలు చేశారు. బీఆర్ఎస్ పార్టీ నుంచి నారాయణపూర్ 2వ వార్డు అభ్యర్థిగా బుట్టముగారి మాధవరెడ్డి, బుద్ధి నవ్య ఆంజనేయులు నామినేషన్లు వేశారు. కాంగ్రెస్ పార్టీ నుంచి రత్నాల శ్రావణి మహేష్, వంగ రమారెడ్డి నామినేషన్లు దాఖలు చేయగా, బీజేపీ అభ్యర్థిగా వంగ ప్రియాంకా శ్రీకాంత్ రెడ్డి నామినేషన్ సమర్పించారు. అలాగే 4వ వార్డు నుంచి బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా జాము రవి, కాంగ్రెస్ పార్టీ నుంచి జెర్రిపోతుల నర్సింహా నామినేషన్లు దాఖలు చేసినట్లు అధికారులు వివరించారు. అలియాబాద్ మున్సిపాలిటీలో? అలియాబాద్ మున్సిపాలిటీ ఎన్నికలలో భాగంగా మొదటి రోజున మొత్తం 16 నామినేషన్లు దాఖలైనట్లు మున్సిపల్ కమిషనర్ చంద్రశేఖర్ తెలిపారు. వీటిలో కాంగ్రెస్ పార్టీ నుంచి 7, బీజేపీ నుంచి 2, బీఆర్ఎస్ పార్టీ నుంచి 5, జనసేన పార్టీ నుంచి 2 నామినేషన్లు దాఖలైనట్లు పేర్కొన్నారు. నామినేషన్ ప్రక్రియను ప్రశాంతంగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేసినట్లు అధికారులు తెలిపారు. ఎన్నికల నిబంధనల మేరకు నామినేషన్ల స్వీకరణ కొనసాగుతుందని స్పష్టం చేశారు.

## కార్పొరేట్ రాజకీయాలను తరిమికొట్టాలి

- మునిసిపల్ ఎన్నికల బరిలో టీఆర్‌పీ అభ్యర్థులు
- 42 శాతం బీసీ రిజర్వేషన్లపై కాంగ్రెస్ మోసం
- తెలంగాణ రాజ్యాధికార పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సుధాగాని హరి శంకర్ గౌడ్



**మేడ్చల్, మేజర్ న్యూస్ (జనవరి 28)**: కార్పొరేట్ రాజకీయాలను మేడ్చల్ జిల్లా ప్రజలు తిరస్కరించాలని తెలంగాణ రాజ్యాధికార పార్టీ (టీఆర్‌పీ) రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, హైదరాబాద్ ఉమ్మడి రంగారెడ్డి జిల్లాల ఇన్‌చార్జి సుధాగాని హరి శంకర్ గౌడ్ పిలుపునిచ్చారు. బుధవారం మేడ్చల్‌లోని ఓ ఫంక్షన్ హాల్‌లో మునిసిపల్ ఎన్నికల సన్నాహక సమావేశాన్ని పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు యువకులకు పార్టీ కండువాలు కప్పి టీఆర్‌పీలోకి ఆహ్వానించారు. అనంతరం హరి శంకర్ గౌడ్ మాట్లాడుతూ, రాజకీయాల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ ఆ హామీని అమలు చేయకుండా సర్పంచ్ ఎన్నికలను నిర్వహించిందని, ఇప్పుడు మునిసిపల్, కార్పొరేషన్ ఎన్నికలు కూడా అదే విధంగా చేపడుతోందని విమర్శించారు. మేడ్చల్ జిల్లాలోని ఎల్లంపేట, అలియాబాద్, మూడుచింతలపల్లి మునిసిపాలిటీల్లో తెలంగాణ రాజ్యాధికార పార్టీ తరఫున పూర్తిస్థాయిలో కౌన్సిలర్ అభ్యర్థులను బరిలోకి దింపుతున్నట్లు ఆయన తెలిపారు. ఆయా మునిసిపాలిటీల ఓటర్లు టీఆర్‌పీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ప్రజాసేవ లక్ష్యంగా రాజకీయాల్లోకి వచ్చిన వారికే ప్రజలు ప్రాధాన్యత ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. బీసీల రాజ్యాధికారం కోసమే తెలంగాణ రాజ్యాధికార పార్టీని స్థాపించినట్లు పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు తీన్మార్ మల్లన్న పేర్కొన్న విషయాన్ని హరి శంకర్ గౌడ్ గుర్తు చేశారు. అధికార కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి డిక్లరేషన్‌ను అమలు చేయాలని డిమాండ్ చేశారు. రానున్న మునిసిపల్ ఎన్నికల్లో ప్రధాన పార్టీల అభ్యర్థులను ఓడించి టీఆర్‌పీ అభ్యర్థులను గెలిపించాలని పిలుపునిచ్చారు. బీసీ రిజర్వేషన్ల అమలుపై ప్రధాన పార్టీలు మౌనం పాటించడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టీఆర్‌పీ మేడ్చల్?మల్కాజ్గిరి జిల్లా అధ్యక్షులు చక్రపాణి గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ నాగరాజు పటేల్, మహిళా విభాగం అధ్యక్షురాలు శాలిని, యువజన విభాగం అధ్యక్షులు అరుణ్ పటేల్, కార్మిక విభాగం అధ్యక్షులు సాయికుమార్ పటేల్, వైస్ ప్రెసిడెంట్ విక్రం యాదవ్, ముత్యాల శంకర్ యాదవ్, రాంప్రసాద్, శ్రీధర్ యాదవ్, కూకట్పల్లి సోషల్ మీడియా ఇన్‌చార్జి దుర్గాప్రసాద్, కుత్బుల్లాపూర్ సోషల్ మీడియా ఇన్‌చార్జి గజం శ్రీనివాస్, జిల్లా?మండలాల ఇన్‌చార్జిలు తదితరులు పాల్గొన్నారు.

## నేడు నామినేషన్ దాఖలు

- **19 వ వార్డు ప్రజలు హాజరై ఆశీర్వదించండి**
- **19వ వార్డు బీజేపీ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి మేకల రజిత(లావణ్య) దేవేందర్ రెడ్డి**

**మేడ్చల్,మేజర్ న్యూస్ (జనవరి 28):** మేడ్చల్ మండలం ఎల్లంపేట మున్సిపల్ 19 వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థిగా బిజెపి పార్టీ నుంచి నేడు నామినేషన్ దాఖలు చేస్తున్నట్లు 19వ వార్డు బిజెపి అభ్యర్థి మేకల రజిత (లావణ్య) దేవేందర్ రెడ్డి తెలిపారు. నామినేషన్ కార్యక్రమం నేడు మధ్యాహ్నం 12:11 గంటలకు డబిల్ పూర్ లోని నామినేషన్ కేంద్రంలో దాఖలు చేయనున్నట్లు ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి 19 వ వార్డు ప్రజలందరూ హాజరై తమను ఆశీర్వదించాలని ఆమె కోరారు.



## బడంగ్‌పేట్‌లో 'ఐ నేత్ర' సీసీటీవీ కార్యాలయ ప్రారంభం - స్థానిక అభివృద్ధికి సాంకేతిక సేవలు



బాలాపూర్, మేజర్ న్యూస్ (జనవరి 28):మహేశ్వరం నియోజకవర్గం జీహెచ్ఎంసీ పరిధిలోని బడంగ్‌పేట్ డివిజన్‌లో ఐ నేత్ర సీసీటీవీ అండ్ సొల్యూషన్స్ కార్యాలయం, కెమెరాల బ్రాంచ్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి మాజీ మేయర్ తోపాటు పలువురు మాజీ ప్రజాప్రతినిధులు పాల్గొని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, మాజీ మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... సీసీటీవీ వంటి ఆధునిక భద్రతా సాంకేతికత ప్రజల భద్రతకు, వ్యాపార సంస్థల రక్షణకు ఎంతో దోహద పడుతుందని పేర్కొన్నారు. పట్టణ ప్రాంతాల్లో పెరుగుతున్న జనాభా, వాణిజ్య కార్యకలాపాల నేపథ్యంలో భద్రతకు ప్రాధాన్యం మరింత అవసరమని తెలిపారు. ప్రజలకు నాణ్యమైన సేవలు అందించేలా ఐ నేత్ర సీసీటీవీ అండ్ సొల్యూషన్స్ ముందుకు రావడం అభినందనీయమని, యువతకు ఉపాధి అవకాశాలు కల్పించే సంస్థల్ని ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని అన్నారు. ఇలాంటి సంస్థలు స్థానిక అభివృద్ధికి తోడ్పడతాయని అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ పెద్దబావి సుదర్శన్ రెడ్డి, నాయకులు బాలింగని జంగయ్య, రాళ్లగూడెం శ్రీనివాస్ రెడ్డి, గట్టు బాలకృష్ణ, బొల్లపల్లి కుమార్, నిరుడు శ్రీరాములు, సయ్యద్ అఫ్జల్, గిరి ముదిరాజ్ తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.కార్యాలయ ప్రారంభోత్సవం సందర్భంగా స్థానికులు, వ్యాపారవేత్తలు పెద్ద సంఖ్యలో హాజరై శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కొత్త బ్రాంచ్‌తో బడంగ్‌పేట్ డివిజన్‌లో భద్రతా సేవలు మరింత విస్తరించనున్నాయని పలువురు అభిప్రాయపడ్డారు.

## నామినేషన్ల ప్రక్రియ శాంతియుతంగా జరగాలి : మహేశ్వరం ఏసిపి జానకి రెడ్డి






ఆమనగల్లు మేజర్ న్యూస్ (జనవరి 28) నామినేషన్ల ప్రక్రియ శాంతియుతంగా జరగాలని మహేశ్వరం ఏసిపి జానకి రెడ్డి అన్నారు. మున్సిపాలిటీలో ప్రారంభమైన నామినేషన్ ప్రక్రియ లో భాగంగా పట్టణంలోని నామినేషన్ కేంద్రాన్ని బుధవారం ఏసిపి, స్థానిక సీఐ జానకిరామ్ రెడ్డి, ఎస్సై వెంకటేష్ లతో కలిసి పరిశీలించారు, పరిస్థితులను సహాయ ఎన్నికల అధికారి, మున్సిపల్ కమిషనర్ శంకర్ నుఅడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నామినేషన్ పరిశీలన కేంద్రానికి సంబంధించి 100 మీటర్ల దూరంలోని అందరు వేచి ఉండాలని ఎవరు నామినేషన్ కేంద్రంలోకి రాకూడదని, అభ్యర్థితో పాటు ఇద్దరికి మాత్రమే నామినేషన్ కేంద్రంలోకి అనుమతి ఉంటుందని వివరించారు. ఎన్నికలు పూర్తయ్యే వరకు నిబంధనలను ప్రతి ఒక్కరు పాటించాలని సూచించారు. శాంతియుతంగా ఎన్నికల నిర్వహణకు అభ్యర్థులు, అన్ని రాజకీయ పార్టీలు సహకరించాలని ఆయన కోరారు. ఎన్నికల కోడ్ అమలకు పకడ్బందీగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ర్యాలీలు, సభలు, సమావేశాలకు అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు. అనంతరం పోలీస్ అధికారులకు, సిబ్బందికి తగు సూచనలు సలహాలు అందజేశారు.

## ఎన్నికల హామీ అమలు

**-గ్రామాభివృద్ధికి నిరంతరం కృషి చేస్తా**

**-పోతుగల్‌లో మూడు తాండాలకు మూడు కొత్త బోర్లు**





షాబాద్, మేజర్ న్యూస్ (జనవరి 28) పోతుగల్ గ్రామపంచాయతీ పరిధిలోని ప్రజలకు తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం దిశగా కీలక అడుగు పడింది. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు దాత మహమ్మద్ ముక్రమ్ షరీఫ్ సహకారంతో సర్పంచ్ పామెన నర్సింలు మూడు తాండాల్లో మూడు కొత్త బోర్లు ఏర్పాటు చేయడానికి చర్యలు చేపట్టారు. ఈ క్రమంలో గురువారం సర్పంచ్ పామెన నర్సింలు, ఉపసర్పంచ్ నేరెట్ల సావిత్రి, గ్రామ కార్యదర్శి అశోక్ , వార్డు సభ్యులు కేశవల్లి కరుణాకర్ రెడ్డి, మూడవత్ గోపాల్, కుమ్మరి చంద్రశేఖర్, విస్లావత్ తారాసింగ్‌తో పాటు గ్రామ పెద్దలు పీరంపల్లి యాదయ్య, కావలి శ్రీనివాస్, కేతావత్ బాల్య నాయక్, కేతావత్ కిషన్ నాయక్, సయ్యద్ మోసిన్, సయ్యద్ ఆసిఫ్ అలీ, సయ్యద్ నవాజ్, పామెన రాజు, నేరెట్ల నరేందర్, కామారెడ్డి విజయ్ కుమార్, కేతావత్ సంజు ప్రసాద్ నాయక్, కేతావత్ నాగేష్, నాగరకుంట మహేందర్, రాజ్ కుమార్ తదితరులు హాజరై బోర్ల తవ్వక పనులను ప్రారంభించారు.

ఈ సందర్భంగా గ్రామ పెద్దలు మాట్లాడుతూ... ప్రజలకు మౌలిక వసతులు కల్పించడమే లక్ష్యంగా గ్రామపంచాయతీ పాలన కొనసాగుతుందని తెలిపారు. ముఖ్యంగా తాండాల ప్రజలు ఎదుర్కొంటున్న తాగునీటి సమస్యకు ఈ నిర్ణయం ఎంతో ఉపశమనం కలిగిస్తుందని పేర్కొన్నారు. మూడు తాండాల్లో కొత్త బోర్ల ఏర్పాటుతో తాగునీటి ఇబ్బందులు తొలగనున్నాయని స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. గ్రామాభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్న పోతుగల్ గ్రామపంచాయతీ పాలకవర్గానికి, అలాగే దాత మహమ్మద్ ముక్రమ్ షరీఫ్ కుగ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రజా సమస్యలకు ప్రాధాన్యం

**జోనల్ కమిషనర్ చంద్రకళకి శుభాకాంక్షలు తెలిపిన చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి**



బాలాపూర్, మేజర్ న్యూస్ (జనవరి 28):శంషాబాద్‌లోని జీహెచ్ఎంసీ జోనల్ కార్యాలయంలో శంషాబాద్ జోనల్ కమిషనర్ చంద్రకళని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, మాజీ మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి మర్యాద పూర్వకంగా కలసి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా గతంలో చేపట్టిన పరిపాలనా నిర్ణయాలు, తీసుకున్న తీర్మానాల అమలు పరిస్థితిపై సుదీర్ఘంగా చర్చించారు. ప్రజలకు నేరుగా ఉపయోగపడే అభివృద్ధి పనులు మధ్యలో ఆగిపోవడం వల్ల ఏర్పడుతున్న ఇబ్బందులను కమిషనర్ దృష్టికి తీసుకెళ్లారు.ఆగిపోయిన పనులు పునఃప్రారంభం చేయాలి ప్రత్యేకంగా, వివిధ కారణాల వల్ల నిలిచిపోయిన పనులను వెంటనేపునఃప్రారంభించేలా చర్యలుతీసుకోవాలని కోరారు. అలాగే ఇప్పటికే టెండర్లు పూర్తైన కొత్త పనులను ఆలస్యం లేకుండా ప్రారంభించి, నిర్ణీత కాలవ్యవధిలో పూర్తి చేయాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు.ప్రజా సమస్యలకు ప్రాధాన్యం తాగునీరు, రహదారులు, డ్రైనేజీ, శానిటేషన్ వంటి మౌలిక వసతులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, ప్రజా సమస్యల పరిష్కారంలో వేగం పెంచాలని సూచించారు. అభివృద్ధి పనుల్లో పారదర్శకత, నాణ్యత ఉండేలా అధికార యంత్రాంగం కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు.ఈ భేటీలో కమిషనర్ చంద్రకళ సానుకూలంగా స్పందిస్తూ, ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని పనుల పురోగతిని వేగవంతం చేస్తామని హామీ ఇచ్చినట్లు సమాచారం.ఈ సమావేశం శంషాబాద్ జోనల్ పరిధిలో అభివృద్ధి పనులకు కొత్త ఊపునిస్తుందని స్థానికులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

## బడంగ్‌పేట్‌లో సీసీ కెమెరా షాపు ప్రారంభం

**ప్రారంభోత్సవానికి హాజరైన బిజెపి ఇన్చార్జి శ్రీ రాములు యాదవ్**



బాలాపూర్, మేజర్ న్యూస్ (జనవరి 28):బడంగ్‌పేట్ పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేసిన సీసీ కెమెరా షాపును నియోజకవర్గం బిజెపి ఇన్చార్జి అందేలా శ్రీరాములు యాదవ్ పాల్గొని, ఆయన చేతుల మీదుగా ప్రారంభించారు. భద్రతా వ్యవస్థలను మరింత బలోపేతం చేసే దిశగా ఈ షాపు ప్రజలకు ఉపయోగపడుతుందని ఆయన పేర్కొన్నారు. ఆధునిక సాంకేతికతతో కూడిన సీసీ కెమెరాలు ప్రజల భద్రతకు, వ్యాపార సంస్థల రక్షణకు ఎంతో కీలకమని అన్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా భద్రతపై అవగాహన పెంచుకోవడం అవసరమని సూచించారు.భద్రతపై అవగాహన అవసరం నేరాల నియంత్రణలో సీసీ కెమెరాల పాత్ర రోజురోజుకీ పెరుగుతోందని, నివాస ప్రాంతాలు, వ్యాపార సముదాయాలు, కార్యాలయాల్లో ఇవి తప్పనిసరిగా మారుతున్నాయని ఆయన తెలిపారు. ప్రజలు నాణ్యమైన సేవలు పొందేలా ఇలాంటి సంస్థలు ముందుకు రావడం అభినందనీ యమన్నారు.ఈ కార్యక్రమంలో బడంగ్‌పేట్ పట్టణ అధ్యక్షులు, అలాగే మాజీ కార్పొరేటర్లు తదితర నాయకులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. షాపు నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని ఆకాంక్షించారు.ఈ నూతన సీసీ కెమెరా షాపు ప్రారంభంతో బడంగ్‌పేట్ పరిధిలో భద్రతా సేవలు మరింత విస్తరించనున్నాయని స్థానికులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

## ఘనగా ఎలక్ట్రిషన్ డే వేడుకలు

తెలంగాణ బ్యూరో ప్రతినిధి : తెలంగాణ ప్రైవేట్ ఎలక్ట్రికల్ వర్క్స్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో మియాపూర్ చౌరస్తాలోని సుధాకర్ వైర్స్ అండ్ కేబుల్స్ పివిసి వారి సహకారంతో ప్రముఖ శాస్త్రవేత్త థామస్ అల్వా ఎడిసన్ జయంతిని హైదరాబాద్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ ఎలక్ట్రికల్ వర్కర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు నక్క యాదగిరి మాట్లాడుతూ థామస్ అల్వా ఎడిసన్ బల్బును కనిపెట్టారని, దీంతో ప్రయివేటు ఎలక్ట్రికల్ కార్మికులు ఆ బల్బుని వెలిగించే పని చేస్తూ రాష్ట్ర వ్యాప్తంగా ఐదు లక్షల మంది జీవనం సాగిస్తున్నారని తెలిపారు. వృత్తి పరంగా గుర్తింపు కోసం ఐక్యతను తెలియజేయట కోసం ఈ ఎలక్ట్రిషన్ డేను ప్రతి ఏడాదీ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో ప్రయివేటు ఎలక్ట్రిషన్లు గుర్తింపు లేక చాలా మంది ఉన్నారని పేర్కొన్నారు. ప్రతి ఎలక్ట్రిషియన్ వైర్ మాన్ తీసుకోవాలని కోరారు. ప్రమాదాలను కూడా అరికట్టవచ్చని తెలిపారు. ఎలక్ట్రీషియన్ దినోత్సవం ముఖ్య అంశాలు: 1986లో, ఆండ్రీ-మేరీ ఆంపియర్ మరణించిన 150 ఏళ్ల తర్వాత, ఫ్రెంచ్ మరియు పోలిష్ ఎలక్ట్రీషియన్ల చొరవతో ఈ దినోత్సవం ప్రారంభమైంది.ఉద్దేశ్యం: ఇళ్లలో, పరిశ్రమలలో విద్యుత్ భద్రత మరియు సమర్థవంతమైన నిర్వహణకు కృషి చేసే ఎలక్ట్రీషియన్ల సేవలను గౌరవించడం. 1880 జనవరి 27వ తేదీన థామస్ అల్వా ఎడిషన్స్ పేటెంట్ హక్కులు పొందిన సందర్భంగా సౌత్ ఇండియా వారి ఆధ్వర్యంలో ఎలక్ట్రిషన్ డే జరుపుకోవడం ఆనవాయితీగా వస్తుంది. అందులో భాగంగానే గత పది సంవత్సరాల నుండి జనవరి 27వ తేదీ ఎలక్ట్రిషన్ డే గా జరుపుకోవడం జరుగుతుంది